ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
ఆదివారం 10 ఆగస్టు 2025 | 5






## పంచప్రాణాలు పోయాయి!


సుబ్రహ్మణ్యం


దుర్గా ప్రసాద్


జి.మణిశంకరం


గుండేపల్లి శ్రీను

రెప్పపాటులో ప్రమాదాలు జరిగిపోతున్నాయి.. ప్రాణాలు పోతున్నాయి..శనివారం జరిగిన రెండు ప్రమాదాల్లో ఐదుగురు మృత్యువాత పడ్డారు. రక్షా బంధన్ కట్టించుకునేందుకు చెల్లి ఇంటికి వెళుతున్నా నాన్నా అని చెప్పి వెళ్లాడు..అదే చివరి మాట అవుతుందని ఆ తండ్రి అనుకోలేదు.. చెల్లి వద్దకు వెళ్లాడు..రక్షాబంధన్ కట్టించుకున్నాడు.. తిరిగి ఇంటికి పయనమయ్యాడు.. ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.. ఆ వార్త తండ్రి చెవిన పడింది.. అంతే ఉన్న చోటనే కుప్పకూలిపోయాడు.. దీంతో తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. ఈ ప్రమాదంలో మరొక వ్యక్తి కూడా మృతిచెందాడు. రోజూలాగే నర్సరీలో పనికి వేర్వేరు బైక్‌లపై పది మంది కూలీలు బయలుదేరారు.. వేగంగా క్వారీ లారీ వెనుక నుంచి బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరూ రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతిచెందారు.. ఒకరికి భార్య, కుమారుడు ఉండగా.. మరొకరికి వివాహం కాలేదు.. మరో రెండు రోజుల్లో పెళ్లి చూపులకు వెళదామనుకునే లోపునే ప్రమాదం జరగడంతో కుటుంబీకులు కన్నీటి పర్యంతమవుతున్నారు.. దీంతో కానూరు అగ్రహారంలో విషాదం నెలకొంది.

7

## గాజుల తల్లీ.. దుర్గమ్మ

శ్రావణమాసం సందర్భంగా అమ్మవార్ల ఆలయాలు భక్తజనంతో కిటకిటలాడుతున్నాయి.. మహిళలు ఆలయాల్లో సామూహిక కుంకుమ పూజలు, పారాయణలు చేస్తున్నారు. ఆలయాలకు పువ్వులతో ప్రత్యేక అలంకరణలు చేస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లు ప్రత్యేక అలంకరణల్లో దర్శనమిస్తున్నారు.. తాళ్లపూడిలో కనకదుర్గమ్మకు శనివారం లక్ష గాజులతో ప్రత్యేకంగా అలంకారం చేశారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

ఆదివారం ప్రత్యేకం



# ఆలోచించండి.. అమ్మా నాన్న!

## దరఖాస్తు.. చేయండిలా..



పిల్లలు లేని దంపతులు, పిల్లలు ఉండి ఇంకా కొంతమందిని పెంచగలం అనుకునే వారు ఈ పోస్టర్ కేర్ ద్వారా రెండేళ్ల కాలపరిమితితో తాత్కాలిక దత్తత పొందవచ్చు. రెం డేళ్లు పూర్త యిన తర్వాత ఇరువురికి సమ్మతమైతే తాత్కాలిక దత్తత కొనసాగించొచ్చు. పోస్టర్ కేర్‌కు ఆన్‌లైన్‌లో www.cara.nic. inలో దరఖాస్తు చేసుకోవాలి. ముందుగా వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలి. ప్రస్తుత కుటుంబ ఫొటో, గుర్తింపు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలు అందించాలి. మెడికల్ సర్టిఫికెట్‌తో పాటు ఆదాయ ధ్రువీకరణ తప్పనిసరి. దంపతులైతే వివాహ ధ్రువీకరణ పత్రం, వేరుపడితే విడాకుల కోర్టు ఆదేశాలు, సమాజంలో పే రు న్న ఇద్దరు వ్యక్తుల హామీ అవసరం. గ్రూప్ ఫోస్టర్ కేర్ అవకాశం ఉంది. 8 మంది వరకు పిల్లలను గ్రూపుగా దత్తత తీసుకునే అవకాశం ఉంది.రెండేళ్ల వ్యవధిలో పిల్లల ఇష్టం లేదా పెంచిన వ్యక్తుల పెంపకం సరిగా లేదని నిర్ధారణకు వస్తే తక్షణమే దత్తత రద్దు చేస్తారు. గతంలో నుంచి అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 18 నెలల వయసు ఉన్న అనాథలను దత్తత ఇచ్చేవారు పోస్టర్ కేర్‌లో బాలల సంరక్షణ, వసతి గృహాల్లో మగ్గిపోతున్న పిల్లలను కారా అనే వెబ్‌సైట్ ద్వారా దత్తత తీసుకోవచ్చు.

కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే పిల్లలు.. అవును ఇది నిజమే.. ఆ తల్లి నవమాసాలు కష్టపడి మోయాల్సిన అవసరం లేదు.. ఆసు పత్రుల చుట్టూ తిరగాల్సిన పనీ లేదు..కాస్త పెద్ద మనసుతో ఆలోచిస్తే అమ్మా నాన్న స్థానం దక్కుతోంది.. బిడ్డను ప్రేమగా పెంచుకోవచ్చు. మీరు చేయాల్సిందల్లా ఏమిటంటే.. ఒక చిన్నారిని దత్తత తీసుకోవడమే.. అదీ శాశ్వతంగా కాదండోయ్.. రెండేళ్ల పాటు ఆ చిన్నారిని ప్రేమగా చూడండి.. నచ్చిందా శాశ్వతంగా దత్తత తీసుకోవచ్చు.. లేదంటే మళ్లీ వెనక్కు ఇచ్చేయవచ్చు. ఈ మేరకు కేంద్రం ఫోస్టర్ కేర్(తాత్కాలిక సంరక్షణ) అంటూ ఒక కొత్త పథకం అందుబాటులోకి తెచ్చిం ది..అమ్మా నాన్న ఆలోచించండి..సరోగసి సెంటర్లకు ఎందుకు దండగ..'ఒక బిడ్డను దత్తత తీసుకోండి'.

(కాకినాడ - ఆంధ్రజ్యోతి)

## కలిసొచ్చే కాలానికి.. నడిచొచ్చే పిల్లలు

- సరోగసి సెంటర్లకు ఎందుకు దండగ
- నవమాసాలు మోయనక్కర్లెద్దు
- దత్తత తీసుకోండి మనసు నిండుగా
- కేంద్ర ప్రభుత్వం పోస్టర్ కేర్ స్కీమ్
- రెండేళ్లకు తాత్కాలిక దత్తత
- ఆరేళ్ల నుంచి 18 ఏళ్ల పిల్లలు
- నచ్చితేనే శాశ్వత అడాప్షన్
- ఎవరికి నచ్చకపోయినా రద్దు
- ఆత్మీయతను పెంచడమే లక్ష్యం
- కారా వెబ్‌సైట్‌లో దరఖాస్తు

పిల్లలు లేరని ఎంతో మంది బాధపడుతుంటారు.. మొక్కని దేవుడు ఉండడు..వెళ్లని ఆలయం ఉండదు.. వేసుకోని మందులు ఉండవు.. దేవుడిపై భారం వేసి సూటిపోటి మాటలు పడుతూ నిత్యం కన్నీళ్లతో కాలం వెళ్లదీస్తూ ఉంటారు.బిడ్డలు కావాలని వెయ్యి కళ్లతో ఎదురు చూస్తూ ఉంటారు.పలువురు లక్షలు తగ లేసి సరోగసీ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతుంటారు.. మా రక్తమే కావాలంటూ పట్టుబడుతుంటారు.. ప్రస్తుతం సరోగసీ ఆసుపత్రుల్లో మాయాజాలం చూస్తుంటే అసలు పుట్టిన బిడ్డ ఎవరి బిడ్డ అనే ఆలోచన రాక మానదు.అంత కష్టపడి.. ఆరోగ్యం పాడు చేసుకుని బిడ్డను కనాలా.. ఒకరిని దత్తత తీసు కుని పెంచుకుంటే బిడ్డకాదా..? 9 నెలలు మోసి కంటేనే బిడ్డ అవుతుందా? ప్రేమగా పెంచినా బిడ్డే కదా.. కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే ఆలోచించింది.. ఒక కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది..అనాథాశ్రమంలో బిడ్డను దత్తత తీసు కున్నా జీవితాంతం పెంచాల్సిన అవసరం లేదు. మొదట రెండేళ్ల పాటు పెంచవచ్చు.. మ నకు అన్నీ నచ్చితేనే శాశ్వతంగా దత్తత తీసుకోవచ్చు. లేదంటే ఎక్కడి నుంచి తీసుకొచ్చా రో అక్కడే వదిలేయవచ్చు. సంతానం లేని తల్లిదండ్రులు..అమ్మానాన్నల ప్రేమానురాగాలు అం దుకోలేని పిల్లలకు మధ్య ఆత్మీయ అనుబంధాన్ని కల్పిస్తూ.. తల్లిదండ్రుల ఆదరణ లేని పిల్లలకు తాత్కాలిక సంరక్షణ అందించే వ్యవ స్థను కేంద్ర ప్రభుత్వం తెచ్చింది. అదే ఫోస్టర్ కేర్.

### దత్తత ఇచ్చేది వీరినే..

6- 12 ఏళ్ల మధ్య ఉన్న పిల్లలను దత్తత తీసుకునే తల్లిదండ్రుల వయసు 35 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండాలి. 12-18 ఏళ్ల మధ్య వయసు ఉన్న పిల్లలను దత్తత తీసుకునే తల్లిదండ్రుల వయసు 35-60 ఏళ్ల మధ్య ఉండాలి. చిన్నపిల్లలను దత్తత తీసుకుంటే ఆ బాలల సంరక్షణకు ఒక్కొక్కరికి నెలకు రూ.4 వేలు చొప్పున రెండేళ్ల పాటు ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మొత్తం బాలల విద్య, ఆరోగ్యపరమైన అవసరాల కోసం వెచ్చించాల్సి ఉంది. సోదర, సోదరి బంధాలతో ముడిపడి ఉన్న అనాథలను విడదీయరు.

### అమ్మా నాన్నలకో అవకాశం..

6 నుంచి 18 ఏళ్లలోపు పిల్లలను రెండేళ్ల పాటు పెంచి..అనంతరం శాశ్వతంగా దత్తత పొందే అవకాశం ఈ పోస్టర్ కేర్ ద్వారా కలుగుతోంది.పిల్లలు వివిధ కారణాల వల్ల తమ కుటుంబాలకు దూరంగా ఉన్నప్పుడు ఫోస్టర్ అడాప్షన్ తల్లిదండ్రులు, వారి ప్రేమ, ఆప్యాయత అందించాలి.పిల్లలను ప్రేమగా పెంచాలి. విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అటువంటి బాలబాలికలు, తల్లిదండ్రులు ఎవరైనా ఉంటే గుర్తించే పనిలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులు ఉన్నారు. అభాగ్యులు, అనాథలకు ఈ పథకం ఒక వరమని చెప్పొచ్చు. కొన్ని రోజుల పాటు తమకు నచ్చిన జీవితాన్ని అనుభవించే అవకాశం ఉంది. సంతానం లేని తల్లిదండ్రులకు అమ్మా నాన్న అని పిలిపించుకునే అవకాశం ఉంది.

### ఎవరు అర్హులంటే..

దత్తత తీసుకునే వ్యక్తి కచ్చితంగా భారతీయ పౌరుడై ఉండాలి. దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉండకూడదు. భావోద్వేగాల నియంత్రణ లేని వ్యక్తులకు దత్తత ఇవ్వరు. ఫోస్టర్ కేర్ ఆశించే తల్లిదండ్రులు ఆర్థికంగా సామర్థ్యం కలిగి ఉండాలి. ఏదైనా నేరపూరిత చర్యలో దోషిగా నిర్ధారించి ఉండకూడదు. పిల్లల హక్కుల ఉల్లంఘన కేసుల్లో నిందితులు లేదా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు దత్తత తీసుకోవడానికి అనర్హులు.

**అనాథలకు అమ్మా నాన్నను ఇస్తాం..**

అనాథ బాలల జీవితాలకు తల్లిదండ్రుల ప్రేమను అందించడంతో పాటు దంపతుల జీవితాల్లో పిల్లలు లేని లోటు తీర్చి వారి జీవితాలను సంపూర్ణం చేయడమే పోస్టర్ కేర్ లక్ష్యం. ఈ పథకం ఎంతో మందికి పిల్లలు లేని లోటు తీర్చుతుందనడంతో సందేహం లేదు.
**- సీహెచ్ వెంకట్రావు, కాకినాడ జిల్లా బాలల పరిరక్షణాధికారి**



**ఇది తాత్కాలిక దత్తత విధానం**

పోస్టర్ కేర్ తాత్కాలిక దత్తత ప్రక్రియ. దీన్ని శాశ్వత దత్తత విధానంగాను మార్చుకోవచ్చు.దత్తత కావాలనుకునే వారు బాలల పరిరక్షణ అధికారి సీహెచ్ వెంకట్రావును, జిల్లా బాలల సంరక్షణాధికారి కె.విజయను సంప్రదించాలి.
**- సీహెచ్ లక్ష్మి, పీడీ, ఐసీడీఎస్ కాకినాడ జిల్లా**


గిరిజన విద్యార్థినులతో జేసీ చిన్నరాముడు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తదితరులు

## నేటికీ వెనుబడిన ఆదివాసీలు

- విద్యతోనే ఆదివాసీల ఉనికి
- చరిత్రకు వారే నిలుపుటద్దం
- ఆదివాసీల దినోత్సవంలో జేసీ


గిరిజన నృత్యం

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీలు నేటికీ అనేక రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారంతా విద్య ద్వారానే నాగరిక సమాజంలో కలిసి తమ హక్కులను,ఉనికిని కాపాడుకోగలుగుతారని జేసీ ఎస్.చిన్నరాముడు అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. సమష్టి జీవన పద్ధతులు, పరస్పర సహకారంతో పాటు, ప్రాచీన చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే జీవనశైలి ఆదివాసులు సొంతమన్నారు. గిరిపుత్రులు చిన్నతనం నుంచే తగిన లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు తగిన సాధన, శ్రమ ద్వారా వాటిని చేరుకోవాలన్నారు. అదనపు ఎస్పీ ఏవీ సుబ్బరాజు మాట్లాడుతూ గిరిజనులు తమ హక్కులపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉదయం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుంచి వై.జంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఆదివాసీ విద్యార్థినీ విద్యార్థులతో కలసి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, జేసీ చిన్నరాముడు సంప్రదాయ నృత్యం చేశారు. అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, కొమరం భీమ్, బిర్సా ముండ, ఏకలవ్యుడు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఇన్‌ఛార్జి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి బి.శశాంక, రేణుక నాయక్, డిప్యూటీ కలెక్టర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, గిరిజన సంఘాల నాయకులు కుర్ర శ్రీనివాసరావు, కప్ప సత్తి వెంకటరమణ, దేవర రాముడు తదితరులు పాల్గొన్నారు.



## నిలకడగా గోదావరి

ధవళేశ్వరం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి):గత నాలుగు రోజులుగా గోదావరి నిలకడగా ప్రవహిస్తుంది. శనివారం సాయంత్రానికి కాటన్ బ్యారేజీ వద్ద 1,17,571 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.నీటిమట్టం 10.80 అడుగులుగా నమోదైంది.వ్యవసాయ అవసరాలకు తూర్పు డెల్టాకు 4700 క్యూసె క్కులు, మధ్య డెల్టాకు 2700 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టా ప్రధాన పంట కాలవకు 7000 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.





## తంటికొండ వెంకన్నకు జలాభిషేకం

గోకవరం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): తంటికొండలో శ్రీదేవి భూదేవి సతమేత శ్రీ వెంకటేశ్వరస్వామివారికి 12 పుణ్య నదుల నీటితో జలాభిషేకం చేశారు. స్వామి జన్మ నక్షత్రం, శ్రావణ మాసం, శ్రావణ పౌర్ణమి శనివారం అద్భుతమైన పర్వదినం కావడంతో భక్తులు వందలాదిగా వచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోడలు జ్యోతుల లక్ష్మీదేవి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర ఆధ్వర్యంలో వేలంకికి చెందిన నీలగిరి కాశీ సత్యనారాయణమ్మ(బేబీ) దంపతులు జలాభిషేకం చేపట్టారు. భారతదేశంలో 12 ప్రధాన పవిత్ర పుష్కర నదులైన గంగ, యమున, సరస్వతి, గోదావరి, నర్మద, సింధు, కావేరి, కృష్ణ, తపతి, తుంగభద్ర, బీమ, ప్రాణహిత నదీ జలాలతో స్వామికి అభిషేకం చేశామన్నారు. అనంతరం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర సహిత మహా సుదర్శన యాగం వైభవంగా చేశారు. భక్తులకు అన్నదానం చేసి..తీర్థ ప్రసాదాలు అందించారు.

## డ్రోన్ కళ్లు.. పట్టేస్తున్నాయ్!


మారుమూల ప్రాంతాలపై డ్రోన్ నిఘా



ఎవరూ చూడడం లేదు కదా! అనుకొని చట్టాన్ని ఉల్లంఘిస్తామంటే డ్రోన్ కన్ను టక్కున పట్టేసి కటకటాల్లోకి నెట్టేస్తోంది.. ఇప్పటికే సారాపై డ్రోన్ సమరశంఖం పూరించింది.. పలు కేసులు నమోదయ్యాయి..మరో వైపు గంజాయి బ్యాచ్‌ల ఆటకట్టిస్తున్నారు.. ఇంకో వైపు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. జిల్లా పోలీసులు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ అసాంఘిక వ్యక్తుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నారు. ప్రతీ పోలీస్ స్టేషనులో ఇప్పటికే సిబ్బందికి డ్రోన్ నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. డ్రోన్లను కూడా ఏర్పాటు చేశారు. దీంతో నేరాల కట్టడికి డ్రోన్ కన్నులతో నిఘా పెడుతున్నారు. సమస్యాత్మక, బహిరంగ, నిర్మానుష్య, గోదావరి పరీవాహక ప్రాంతాలు, పాడుబడిన భవనాలు, శివారు తోటలు వంటి ప్రదేశాల్లో నిరంతరం డ్రోన్లు గస్తీ కాస్తున్నాయి. గంజాయి వినియోగం, బహిరంగ ప్రాంతాల్లో మద్యం తాగడం, పేకాట, ఈవ్ టీజింగ్ వంటి వాటిని ముందుగానే పసిగట్టి నిమిషాల్లో అక్కడికి పోలీసులు చేరుకొని చర్యలు చేపడుతున్నారు. ఒకవేళ పరుగు పెట్టి తప్పించుకున్నా అప్పటికే డ్రోన్ కెమెరాలు తీసిన ఫొటోల ఆధారంగా అరెస్టు చేసి జైలుకు పంపుతున్నారు. డ్రోన్లతో నిఘాను మరింత పటిష్టం చేస్తామని ఎస్పీ నరసింహ కిశోర్ స్పష్టం చేస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నారు. - రాజమహేంద్రవరం(ఆంధ్రజ్యోతి)



## ఆత్మీయ బంధం

రాఖీ పండుగ ఆనందమే వేరు.. అన్నా చెల్లెళ్లకు నిజమైన పండుగ.. ఆ రోజు రానే వచ్చింది.. అంతటా ఆనందమే.. శనివారం ఉదయం నుంచి ఒక్కటే సందడి.. అన్నలకు చెల్లెళ్లు రాఖీలు కట్టారు.. ఆశీర్వాదాలు అందుకున్నారు.. ఎక్కడెక్కడో ఉన్న చెల్లెళ్లు సైతం అన్నల వద్దకు చేరుకుని రాఖీలు కట్టారు. కొంత మంది అన్నలు చెల్లెలి ఇంటికెళ్లి రాఖీ కట్టించుకున్నారు.. ఒకరికొకరు బహుమతులు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ చిత్రంలోనే చూడండి అనపర్తి ముగ్గురు చిన్నారులు తమ చిట్టి తమ్ముడికి ఎంత ఆనందంగా రాఖీ కడుతున్నారో. - వివరాలు 8లో

## ఇక కట్టుదిట్టం

ఆంధ్రజ్యోతి కథనంతో సెంట్రల్ జైలు అధికారులు మేల్కొన్నారు.. నిన్న మొన్నటి వరకూ వైసీపీ నాయకులు సెంట్రల్ జైలు గేటు వరకు వచ్చి హల్‌చల్ చేసిన ఘటనలు ఉన్నాయి. దీనిపై ఆంధ్రజ్యోతి కథనం రావడంతో జైలు వద్ద ఇలా బారికేడ్లు ఏర్పాటు చేశారు..



## ముందడుగు

గోపాలపురం నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ముగిసింది.. ఈ సందర్భంగా శనివారం నల్లజర్లలో నియోజకవర్గ ముగింపు సభ నిర్వహించారు.. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వెంట నడిచారు.. కూటమి ప్రభుత్వానికి జైకొట్టారు..



7

## యాప్‌లకు యువకుడి బలి

## దారిదోపిడీ దొంగలు దొరికారు

# భక్తజన వాడపల్లి



ఆత్రేయపురం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): శ్రావణ శనివారం స్వామి జన్మనక్షత్రం కావడంతో వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో శోభిల్లింది. వేకువజామునే స్వామికి సుప్రభాతసేవ, నీరాజన మంత్రపుష్పం, ఐశ్వర్యలక్ష్మీహోమం, బాల భోగం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించి స్వామిని వివిధ రకాల పుష్పాలతో అలకరించారు. పలు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు తిరువీధుల్లో ఏడు ప్రదక్షణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ క్షేత్రంలో పర్యటించి మెడికల్ క్యాంపును పరిశీలించారు. తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ సేవల ద్వారా స్వామి వారి ఒక్కరోజు ఆదాయం రూ.47 లక్షలు లభించినట్టు ఉపకమీషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

# అప్పనపల్లి కిటకిట



మామిడికుదురు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): అప్పనపల్లి బాలబాలాజీ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసం శనివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తజనం తరలివచ్చారు.ఈ మేరకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి మూలవిరాట్ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వేకువజామునే వేద మంత్రోశ్చరణలతో సుప్రబాత సేవ నిర్వహించి ఘనంగా తొలిహారతి ఇచ్చారు. దేవస్థానంలో శనివారం శ్రావణ పౌర్ణమి పురస్కరించుకుని శ్రవణా నక్షత్రమాస కల్యాణ సేవను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గోవిందనామ స్మరణలతో దేవస్థానం మార్మోగింది.శనివారం స్వామికి రూ.3,53,720 ఆదాయంగా వచ్చింది. స్వామివారిని 5వేల మంది భక్తులు దర్శించుకున్నారు. 3 వేల మంది అన్నప్రసాదం స్వీకరించారని సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ తెలిపారు.భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

# భక్త వల్లభుడు!



పెద్దాపురం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): భక్తుడు ఏ ఎత్తులో ఉంటే ఆ ఎత్తులో కనిపించే స్వామి ఉన్నారు తెలుసా.. ఆయనే మండలంలోని శృంగారవల్లభ స్వామి..ఈ క్షేత్రానికి మరొక పేరుంది.. అదే తొలి తిరుపతి.. ప్రతి శనివారం పెద్ద ఎత్తున భక్తజనం హాజరై స్వామిని దర్శించుకుంటారు. శ్రావణమాసం స్వామి జన్మనక్షత్రం సందర్భంగా శనివారం సుమారు 10 వేల మందికి పైగా భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పెద్ద ఎత్తున బారికేడ్లు పెట్టారు. ఆలయంలో స్వామివారికి అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శనివారం ఒక్కరోజే అన్ని సేవల ద్వారా రూ.3,10,502 ఆదాయం లభించినట్టు ఆలయ ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు.

# క్రీడలకు కేరాఫ్ కాకినాడ



కాకినాడ జిల్లా క్రీడామైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ కోర్టులో తలపడుతున్న క్రీడాకారులు(ఫైల్)

- ఇప్పటికే నాలుగు జాతీయ స్థాయి హాకీ టోర్నమెంట్‌ల నిర్వహణ
- తాజాగా మరోసారి జాతీయస్థాయి మహిళా చాంపియన్‌షిప్
- ఐపీఎల్ ఫైనల్ ఫ్యాన్ పార్క్ ఏర్పాటు
- ఏపీఎల్ లీగ్‌లోకి కాకినాడ కింగ్స్ జట్టుకు చోటు
- కాకినాడ వేదికగానే జట్టు ప్రాక్టీస్, లోగో, జెర్సీ ఆవిష్కరణ
- రూ.5కోట్లతో ఆస్ట్రో-టర్ఫ్ స్టేడియానికి అంతర్జాతీయ ప్రమాణాలు

కార్పొరేషన్(కాకినాడ),ఆగస్టు9(ఆంధ్రజ్యోతి): పెన్షనర్స్‌హబ్‌గా..పేరడైజ్‌సిటీగా పేరొందిన కాకినాడ ఇప్పుడు క్రీడలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇక్కడ ఇప్పటికే నాలుగు జాతీయస్థాయి హాకీ టోర్నమెంట్లు జరగ్గా 5వ జాతీయస్థాయి టోర్నమెంట్ కాకినాడ జిల్లా క్రీడామైదానంలో జరుగుతోంది. ఒకవైపు హాకీ, మరోవైపు క్రికెట్ క్రీడకు సంబంధించి ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లోకి కాకినాడ కింగ్స్‌జట్టు ఎంట్రీఇచ్చింది. విశాఖపట్నంలో శుక్రవారంనుంచి ప్రారంభైన ఆంధ్రప్రీమియర్ లీగ్‌లో పోటీపడేందుకు కాకినాడ కింగ్స్ జట్టు ఐదురోజులు కాకినాడ రంగరాయ క్రీడామైదానంలో ప్రాక్టీస్ చేసింది. జట్టు పరిచయ కార్యక్రమం, లోగో, జెర్సీ ఆవిష్కరణ వంటి కార్యక్రమాలు కాకినాడ వేదికగానే నిర్వహించారు. కాకినాడ కింగ్స్ జట్టుకు భారత క్రికెట్ టీం సభ్యులైన భరత్ కెప్టెన్‌గా వ్యవహరించడంతోపాటు ఐదు రోజులుగా కాకినాడలోని జట్టుతో కలిసి ప్రాక్టీస్ చేశారు.అంతకుముందు ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా కాకినాడ డీఎస్ఏ గ్రౌండ్‌లో ఫ్యాన్ పార్క్ ఏర్పాటుచేశారు. ఎంపీ సానాసతీష్ చొరవతో ఉచితంగా ఈ వేడుకను ఏర్పాటుచేయడంతో క్రీడాభిమానులు ఎంతగానో ఆస్వాదించారు.

**ఆస్ట్రో-టర్ఫ్ హాకీ స్టేడియం**

కాకినాడలోని జిల్లా క్రీడా మైదానంలో ఉన్న ఆస్ట్రో-టర్ఫ్ హాకీ స్టేడియం అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయడంతో 2022లో జూనియర్ హాకీ ఇండియా నేషనల్ ఉమెన్ టోర్నమెంట్‌కి 26 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు చేశారు. 12రోజులపాటు సాగిన ఈ క్రీడలు ఎంతో ఆహ్లాద వాతావరణంలో జరిగాయి.

- 2023 ఆలిండియా సీనియర్ నేషనల్ ఉమెన్ టోర్నమెంట్ 26 రాష్ట్రాలు పాల్గొన్నాయి.
- 2025, ఫిబ్రవరిలో ఆలిండియా సివిల్ సర్వీస్ గర్నమెంట్.
- 2025, ఆగస్టులో 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ జాతీయ ఛాంపియన్‌షిప్‌లో 29రాష్ట్రాలు పాల్గొని ఆడుతున్నాయి. ఇప్పటికే లీగ్ దశ పూర్తి చేసుకున్న ఈ టోర్నమెంట్‌లో శనివారంనుంచి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు ప్రారంభం కాబోతున్నాయి.

**సౌకర్యాలతోపాటు మ్యాన్ పవర్**

కాకినాడ వేదికగా జాతీయ స్థాయిలో ఏ టోర్నమెంట్ నిర్వహించినా అందుకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం ఎంతోప్రోత్సహిస్తోంది. అందుకు తగ్గట్టుగా టోర్నమెంట్ సజావుగా సాగేందుకు తగిన మ్యాన్ పవర్ కూడా అందుబాటులో ఉంటుంది. కలెక్టర్ సారథ్యంలో క్రీడాకారులకు కావాల్సిన వసతి భోజన సదుపాయాలు కల్పించడంతోపాటు తగిన ప్రోత్సాహం ఉంటుంది.



ఏపీఎల్ కాకినాడ కింగ్స్ జట్టు లోగో ఆవిష్కరిస్తున్న దృశ్యం(ఫైల్)

**రానున్న రోజుల్లో అంతర్జాతీయ మ్యాచ్‌లు**

కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, వీసీఎండీ హర్షవర్ధన్ సహకారంతో రూ.5కోట్లతో ఆస్ట్రో-టర్ఫ్ కోర్టులో ఫ్లడ్‌లైట్స్, ట్రాన్స్‌ఫార్మర్, సౌత్‌వైపు ప్రేక్షకులకు గ్యాలరీ వంటి సౌకర్యాలతో మరింత అభివృద్ధి చేయనున్నారు. దీంతో రానున్నరోజుల్లో అంతర్జాతీయ మ్యాచ్‌లకు ఈకోర్టు వేదికగా నిలవనుంది. ఇలా క్రీడలకు వేదికగా కాకినాడ జిల్లాలో జాతీయస్థాయి ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్లు జరుగుతున్నాయి. భవిష్యత్‌లో అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ల నిర్వహణకు అధికారులు, నాయకులు కృషిచేస్తున్నారు. భవిష్యత్తులో కాకినాడ క్రీడలకు హబ్‌గా మారేలా టోర్నమెంట్లు జరుగుతున్నాయి.

- కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో ఫుట్‌బాల్(సాకర్) ఫీల్డ్, బాస్కెట్‌బాల్, టెన్నిస్, క్రికెట్, బ్యాడ్మింటన్ కోర్టులు, రన్నింగ్ ట్రాక్ ఇతర క్రీడాసదుపాయాలు కూడా ఉన్నాయి.
- సురేష్‌నగర్‌లో స్మార్ట్‌సిటీ ఆధ్వర్యంలో నిర్మించిన మల్టీపర్పస్ స్టేడియం కూడా త్వరలో అందుబాటులోకి రానుంది.ఇది కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించింది. మరిన్ని టోర్నమెంట్లు జరగడానికి ఎన్నో అవకాశాలున్నాయి.
- సీఎం చంద్రబాబు సైతం కాకినాడలో సెంట్రాఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకోసం కేంద్ర క్రీడా శాఖమంత్రికి లేఖను కూడా అందజేయడం క్రీడాకారులందరికీ ఎంతో స్ఫూర్తినిచ్చిందని హాకీ ఆంధ్రప్రదేశ్, జిల్లా హాకీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# హోరాహోరీగా హాకీ మహిళా క్వార్టర్ ఫైనల్

కార్పొరేషన్(కాకినాడ),ఆగస్టు9(ఆంధ్రజ్యోతి): 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళా జాతీయ ఛాంపియన్‌షిప్-2025లో భాగంగా కాకినాడ క్రీడామైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్‌లో క్వార్టర్ ఫైనల్స్‌లో భాగంగా నాలుగు మ్యాచ్‌లు జరిగాయి. శనివారం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లకు కాకినాడజిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జోనల్ ఆర్మీరిక్రూట్‌మెంట్ అధికారి బ్రిగేడియర్ రాకేష్‌శర్మ ఆవాస్తిలు ముఖ్యఅతిథు లుగా హాజరై మ్యాచ్‌లను వీక్షించారు. జార్ఖండ్ వర్సెస్ పంజాబ్‌జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను ప్రారంభించి ఇరుజట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడాస్ఫూర్తిని చాటుతూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

**క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ వివరాలు**

ఒడిస్సా వర్సెస్ హర్యానా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో హర్యానా 4-1స్కోరుతో విజయం సాధించింది. ఛత్తీస్‌ఘడ్ వర్సెస్ మధ్యప్రదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇరుజట్లు 1-1 గోల్స్ నమోదుచేయగా షూట్ అవుట్‌లో ఛత్తీస్‌ఘడ్ 2-1 స్కోరుతో విజయం సాధించింది. జార్ఖండ్ వర్సెస్ పంజాబ్‌జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో జార్ఖండ్ 3-1స్కోరుతో విజయం సాధించింది. ఉత్తరప్రదేశ్ వర్సెస్ మహారాష్ట్ర జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ 2-1 స్కో రుతో విజయం సాధించింది. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్‌కుమార్, రాష్ట్ర హాకీ సంఘ కార్యదర్శి హర్షవర్ధన్, సంయుక్త కార్యదర్శి వి.రవిరాజు, కోశాధికారి పి.తామస్‌పీటర్, భవానిశంకర్ ఈ మ్యాచులను పర్యవేక్షించారు.

**క్రీడాకారులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ**

కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో జరుగుతున్న 15వ జాతీయ జూనియర్ హాకీ టోర్నమెంట్‌లో భాగంగా లయన్స్ శ్రేయస్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు గుత్తుల సుశీల మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా మన కాకినాడ పట్టణంలో జరుగుతున్న జాతీయ హాకీ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సేవా కార్యక్రమాన్ని చేపట్టాలనే దృక్పథంతో తన వంతుగా సుమారు 200మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తామని సెమీస్, ఫైనల్ మ్యాచ్‌లకు కూడా 200 వాటర్ బాటిల్స్, కూల్‌డ్రింక్స్‌ను క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నామన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి క్రీడాకారులకు తమ వంతు సహకారాన్ని అందించి వారిని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ గుత్తుల సుశీల, సెక్రటరీ సాపే సుధాకర్, గుత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



కాకినాడ క్రీడా మైదానంలో జార్ఖండ్-పంజాబ్ జట్ల మధ్య జరుగుతున్న హాకీ పోటీ

## అయోధ్యకు సికింద్రాబాద్ నుంచి
# ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు

సామర్లకోట, రాజమహేంద్రవరంలో హాల్టులు



భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ రైలు

సామర్లకోట, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): అయోధ్య-కాశీ పుణ్యక్షేత్రయాత్ర పేరిట రైల్వే, ఐఆర్‌సీటీసీ సంయుక్తంగా ఒక ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును సెప్టెంబరు 9న శనివారంరాత్రి సికింద్రా బాద్‌లో బయలుదేర నుంది. మరుసటి రోజు ఆదివారం సామర్లకోటకు చేరుకోనున్న ఈ ప్రత్యేక యాత్రా రైలు తొమ్మిది రాత్రులు, లేదా పది పగళ్లు సాగే యాత్రా స్పెషల్ ఇది. ఈ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి గౌరవ్ ఎక్స్‌ప్రెస్ రైలుగా నడవనుంది. శనివారం సామర్లకోట రైల్వే ఉన్నతాధికారికి అందిన సమాచారం ప్రకారం ఈ రైలు మొత్తంలో 639 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్ క్లాస్‌కు చెంది 237 సీట్లు, థర్డ్ ఏసీకి చెందిన 350సీట్లు, సెకండ్ ఏసీకి చెంది 52సీట్లు అందుబాటులో ఉంటాయి. ఈ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి ఖాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివా డ, భీమవరం, తణుకు, నిడదవోలు మీదుగా రాజమహేంద్రవరంనకు చేరుతుంది. సామర్లకోట, తునిల మీదుగా దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లలో బోర్డింగ్, డీబోర్డింగ్ అయ్యే సదుపాయం ప్రయాణికులకు కల్పించారు. మార్గమధ్యలో పూరీ, కోణార్క్, బైద్యనాథ్‌ధామ్, వారణాసి, అయోధ్య, ప్రయాగరాజ్ పుణ్యక్షేత్రా లను దర్శించుకోవచ్చునని రైల్వే అధికారులు తె లిపారు. పూరీలో ప్రఖ్యాత జగన్నాథుడి ఆల యం, కోణార్క్ సూర్యదేవాలయం, దేవ్‌గడ్‌లో బాబా బైద్యనాథ్ మందిరాన్ని దర్శించవచ్చు. వారణాసిలో చరిత్ర ప్రసిద్ధిపొందిన కాశీవిశ్వ నాథుడు, విశాలాక్షి అన్నపూర్ణ అమ్మవారి ఆలయాలలో పూజలు నిర్వహించుకోవచ్చును. సాయంత్రం గంగాహారతిని తిలకించవచ్చును. అయోధ్యలో చారిత్రాత్మక రామజన్మభూమిలో వెలిసిన రామ్‌లల్లా ఆలయాన్ని చూడవచ్చు. అక్కడ హనుమాన్ గర్హి దేవాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొనే అవకాశం ఉంది. ప్రయాగ రాజ్‌వద్ద త్రివేణీ సంగమంతో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తోంది. ఈటూర్‌లో పాల్గొనే ఉత్సాహవంతులు సత్వరం తమ గమ్యస్థానాల నుంచి రిజర్వేషన్ టిక్కెట్లు పొందవచ్చని ఈఆర్‌సీటీసీ అధికారులు సామర్లకోట రైల్వే ఉన్నతాధికారులకు అందించిన సమాచారంలో తెలిపారు.

# పోశమ్మగండి అమ్మవారి దర్శనాలు నిలిపివేత

దేవీపట్నం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొందూరు గ్రామంలో వెలసిన శ్రీగండిపోశమ్మ అమ్మవారి దర్శనాలు తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అమ్మవారి ఆలయంవద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుందని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రాంతాలన్నీ వరదనీరు, బురదతో ఉన్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా దర్శనాలు నిలిపివేశామని మరలా దర్శనాలు ప్రారంభించే తేదీ తెలిపేవరకు భక్తులు ఎవరూ ఆలయ పరిసరాల్లోకి రావద్దన్నారు.

## భీమేశ్వరాలయంలో
# ముగిసిన పవిత్రోత్సవాలు



పవిత్రోత్సవాల్లో అర్చకస్వాములు

ద్రాక్షారామ, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో పవిత్రోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈనెల 7న పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, పుణ్యాహవాచనం, కుచ్ఛత్రయం, పంచగవ్యప్రాసన, మండపపారాధనలు, గణపతిహోమం, నారాయణహోమం, పంచాయతన హోమాలు, చండీ, రుద్రహోమాలు నిర్వహించారు. ఉదయం 11.15గంటలకు పూర్ణాహుతి నిర్వహించా రు. స్వామి, అమ్మవార్లకు అవబృధ స్నానములు, పరివార దేవతలకు అర్చనాధి కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. శాంతికల్యాణం జరిపారు. కార్యక్రమంలో ఆలయ సహాయకమిషనర్ అల్లు వెంకటదుర్గాభవానీ, వేదపండితులు, ఆలయ అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ(శ్రావణ) పౌర్ణమి

- శ్రీపాదుడికి రాఖీలు కట్టిన భక్తులు
- భక్తజనసంద్రమైన పిఠాపురం
- భారీగా తరలివచ్చిన మహారాష్ట్ర, ఉత్తరాది భక్తులు



ప్రత్యేక అలంకారంలో శ్రీపాదశ్రీవల్లభుడు, దత్తాత్రేయుడు, నృసింహ సరస్వతులు



పిఠాపురం శ్రీపాదశ్రీవల్లభుడికి రాఖీలు కడుతున్న మహారాష్ట్ర, ఉత్తరాధి భక్తులు, రాఖీ కడుతున్న ఆలయ ఈవో సౌజన్య

పిఠాపురం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): శ్రీపాదుడికి రాఖీలు కట్టేందుకు భక్తజనం పోటెత్తారు. రహదారులన్నీ జనసంద్రమయ్యాయి.మహారాష్ట్ర, ఉత్తరాది, తెలుగురాష్ట్రాల నుంచి భక్తులు బారీగా తరలివచ్చారు. ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. దేశవ్యాప్తంగా శ్రీపాదుని జన్మస్థానంగా ప్రసిద్ధిగాంచిన పిఠాపురంలోని శ్రీపాదశ్రీ వల్లభ మహాసంస్థానం శ్రావణ(రాఖీ) పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిక్కిరిసింది. మహారాష్ట్ర, గోవా, డిల్లీ, కర్నాటక, గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, పశ్చిబెంగాల్‌తో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాలు నుంచి తరలివచ్చి తాము సోదరుడిగా బావించే శ్రీపాదశ్రీవల్లభుడికి రాఖీలు కట్టారు. దత్త స్వరూపంగా బావించే ఔదంబర వృక్షానికి రాఖీధారణ చేశారు. వాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీపాదశ్రీవల్లభులకు రాఖీ కట్టిన పవిత్రదినం కావడంతో మహిళా భక్తులు రాఖీ కట్టేందుకు అధిక ప్రాదాన్యం ఇచ్చారు. కేవలం రాఖీదారణ కోసమే మహారాష్ట్రతో పాటు ఉత్తరాది రాష్ట్రాల భక్తులు ప్రత్యేకంగా వారంరోజులు ముందుగానే ఇక్కడికి తరలివచ్చారు. మహారాష్ట్ర, ఉత్తరాది భక్తులు తమ ఇంట ఇలవేల్పుగా శ్రీపాదుడిని పూజించడంతోపాటు సోదరుడిగా భావిస్తారు. తమ సోదరుల కంటే శ్రీపాదశ్రీ వల్లభునికే రాఖీ కట్టేందుకు ప్రాముఖ్యత ఇస్తారు. రాఖీలు కట్టిన అనంతరం ఇక్కడ జరిగిన పూజాది కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. స్వామికి మహాన్యాసపూర్వక శతరుద్రాభిషేకం, హోమం, అభిషేకాలు జరిగాయి. అనంతరం శ్రీపాదశ్రీవల్లభుడు, దత్తాత్రేయస్వామి, నృసింహసరస్వతులను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిగింది. శ్రీపాదుని దర్శనంకోసం కిలోమీటరుమేర భక్తులు బారులు తీరారు. కాగా శ్రీపాదునికి వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం నుంచి కమిటీ ప్రతినిధులు రాఖీలు, ప్రసాదాలు ప్రదర్శనగా తీసుకువచ్చి సమర్పించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్.సౌజన్య భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

## ఇన్‌స్టిట్యూషనల్
# డెవలప్‌మెంట్ ప్లాన్‌పై వర్క్‌షాప్

జేఎన్టీయూకే, ఆగస్టు9(ఆంధ్రజ్యోతి): వర్సిటీలోని సెనేట్‌హాల్లో ఐక్యూఏసీ, కెపాసిటీ బిల్డింగ్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో రెండురోజులపాటూ నిర్వహించనున్న ఇన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్ ప్లాన్(ఐడీపీ)పై వర్క్‌షాప్‌ను శనివారం ఉపకులపతి ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ ఐడీపీ అనేది స్పష్టమైన లక్ష్యాలతో అనసంధానించే రోడ్ మ్యాప్ అన్నారు. ప్రత్యేక అతిథులుగా ఐఏఈ డైరెక్టర్ కె.వెంకటేష్, ప్రొఫెసర్ రుషికుమార్, ఎన్వీ రమణారావు, ఏ.రవీంద్రనాద్ పాల్గొని మాట్లాడారు. రెక్టార్,ఇన్‌చార్జి రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్, డైరెక్టర్లు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించిన అతిథులు

## ఎయిడెడ్ విద్యాసంస్థల
# పూర్వవైభవానికి కృషి

- ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల సంఘం రాష్ట్ర నాయకుడు చిట్టిబాబు

కాకినాడరూరల్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై సత్వరమే ప్రభుత్వం స్పందించాలని నియామకాలు తక్షణమే జీవో1 ప్రకారంగా జరిగేలా ఉత్తర్వులు జారీ చేయాలని ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల సంఘం రాష్ట్ర నాయకుడు చిట్టిబాబు ప్రభుత్వాన్ని కోరారు. కాకినాడ అశోక్‌నగర్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంఘ న్యాయసలహాదారుడు, హైకోర్టు న్యాయవాది ఎం.శ్రీవిజయ్ మాట్లాడుతూ 2004నుంచి ఎయిడెడ్ విద్యాసంస్థలపై ఆంక్షలు విధిస్తూ వచ్చారని, హైకోర్టు ఉత్తర్వులను సైతం భేఖాతరుచేస్తూ అధికారులు కోర్టులో కేసులను ఎదు ర్కొంటున్నారని రాబోయే రోజుల్లో ఎయిడెడ్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందనే ఆశా భావం వ్యక్తం చేశారు. చిట్టిబాబు మాట్లాడుతూ ఇటీవల కోర్టు కేసుల నేపథ్యంలో మైనార్టీ, నాన్ మైనార్టీ పాఠశాలలుగా విభజించడం రాజ్యాంగ విరుద్ధమని దీనిపై న్యాయపోరాటానికి ప్రతీ పాఠశాల సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పలు ఎయిడెడ్ విద్యాసంస్థల కరస్పాండెంట్లు బజయ్య, నళిని, సాగర్ ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.



సమావేశమైన ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల సంఘం

# ఆదివాసీల అభివృద్ధికి తోడ్పాటునిస్తాం

- ఐటీడీఏ ఏపీవో జగన్నాధరావు
- ఘనంగా ఆదివాసీ దినోత్సవం

చింతూరు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ దినోత్సవాన్ని ఐటీడీఏ ఆధ్వర్యంలో ఆదివాసీ నాయకులు శనివారం ఘనంగా జరుపుకున్నా రు. ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణలో ఆదివాసీ జెండాను ఐటీడీఏ ఏపీవో జగన్నాధరావు, ఆది వాసీ నాయకులు ఎగురవేశారు. అనంతరం ఏపీఆర్ కళాశాల ప్రాంగణంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆదివాసీ చిన్నా రులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా ఏపీవో జగన్నాధరావు మాట్లాడు తూ ఐటీడీఏ చేపట్టిన అభివృద్ధిని, మున్ముందు చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను వివ రించారు. పోతనపల్లి సమీపంలో రెండు ఎకరా ల భూమిని ఆదివాసీ భవన్‌కోసం వెచ్చించ నున్నట్లు, అదేదశలో చింతూరు సెంటర్‌లో ఆదివాసీ జాతీయనేత బిర్సా ముండా విగ్రహాన్ని ఐటీడీఏ నేతృత్వంలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అనంతరం పలువురు ఆదివాసీ నాయకులు మాట్లాడారు. ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలుపర్చాలని కోరారు. మన్యంలో నూటికి నూరుశాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్థానిక ఆదివాసీలకే కేటాయించాలని వారంతా కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ జేఏసీ నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**వలస ఆదివాసీ గ్రామంలో...**

ఛత్తీస్‌గడ్ నుంచి వలసవచ్చి మన రాష్ట్రంలో నివసిస్తున్న ఆదివాసీలు వారి ఆవాసాల వద్ద ఆదివాసీ దినోత్సవం జరుపుకున్నారు. ఈ క్రమంలో చిమిలివాగు గ్రామంలో పరిసర వలస ఆదివాసీలంతా కలసి శనివారం వేడుక జరుపుకున్నారు. సంప్రదాయ పద్ధతిలో పసుపు రంగు టవల్స్ ధరించి జరుపుకున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవవేడుక అలరించింది. కార్యక్రమంలో పాల్గొన్న వలస ఆదివాసీ నాయకుడు ధన మాట్లాడారు. తామంతా ఆదివాసీలమేనని బతుకుదెరువు కోసం ఏపీకి వలస వచ్చామన్నారు. తమకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయకపోవడంతో తమ సంతతి చదువులు ఆర్థికస్థోమత లేక అర్థాంతరంగా ఆగిపోతున్నాయని ధన ఆవేదన చెందారు.కులధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయాల్సిందిగా వేడుకుంటున్నామన ధన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలైన పూజారి, పటేలు తదితరులు పాల్గొన్నారు.



ఐటీడీఏ ప్రాంగణంలో ఆదివాసీ జెండాను ఆవిష్కరిస్తున్న ఏపీవో జగన్నాథరావు, ఆదివాసీ నాయకులు



ఆదివాసీ దినోత్సవంలో చిన్నారుల నృత్యాలు



వలస గ్రామంలో ఆదివాసీలు జరుపుకుంటున్న ఆదివాసీ దినోత్సవం

# రక్షాబంధ(మ్)న్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో శనివారం రాఖీ పండుగ వేడుకలు వైభవంగా జరిగాయి. ఆ అందమైన చిత్రాలే ఇవి..


గొడారిగుంటలో ఎమ్మెల్యే నానాజీకి రాఖీ కడుతున్న మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి


మలికిపురంలో ఎమ్మెల్యే వరప్రసాద్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీ


రామచంద్రపురంలో మంత్రి సుభాష్‌కు రాఖీ కడుతున్న దివ్యాంగురాలు


రాజమహేంద్రవరంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు రాఖీ కట్టిన మహిళలు


అనపర్తిలో తమ్ముడిపై అక్కల ఆప్యాయత


బిక్కవోలులో చిన్నారుల సెలబ్రేషన్


కపిలేశ్వరపురంలో అన్నయ్యకు చెల్లి రాఖీ


చింతూరులో వీరజవాన్ విగ్రహానికి రాఖీ కడుతున్న యువతి


అంబాజీపేటలో సోదరుడికి రాఖీలు కడుతున్న మహిళలు

# ఉపాధికి బయలుదేరి.. ఊపిరి వదిలి!

**లారీ ఢీకొని ఇద్దరు నర్సరీ కూలీలు మృతి**

**కొవ్వూరు మండలం సీతంపేటలో ఘటన**

కొవ్వూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): లారీ ఢీకొని ఇద్దరు నర్సరీ కూలీలు మృతిచెందినట్టు కొవ్వూరు రూరల్ ఎస్‌ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. వివరాల ప్రకారం... తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారంకు చెందిన 10 మంది 5 మోటారుసైకిళ్లపై ప్రతిరోజు మాదిరిగా శనివారం ఉదయం కడియపులంక నర్సరీ పనికి బైక్‌పై బయలుదేరారు. కొవ్వూరు మండలం సీతంపేట గ్రామంలోని రంగాబొమ్మ సెంటర్ (విజ్జేశ్వరం సెంటర్) చేరుకునేసరికి వెనుక నుంచి వస్తున్న టిప్పరు లారీ ఒక బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో లంకే దుర్గాప్రసాద్ (26), దవులూరి సుబ్రహ్మణ్యం (42) బైక్ పై నుంచి కిందపడి గాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న కొవ్వూరు రూరల్ ఎస్‌ఐ శ్రీహరిరావు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ విజ్జేశ్వరానికి చెందిన గోడి వెంకటేశ్వరరావుదిగా గుర్తించారు. నిడదవోలు మండలం గోపవరానికి చెందిన లారీ డ్రైవర్ కోమలి స్వామి, లారీని పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.



దవులూరి సుబ్రహ్మణ్యం, లంకే దుర్గాప్రసాద్ మృతదేహాలు


ప్రమాదానికి కారణమైన లారీ

**కానూరు అగ్రహారంలో విషాదఛాయలు**

పెరవలి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): లంకే దుర్గాప్రసాద్, దవులూరి సుబ్రహ్మణ్యం మృతిచెందడంతో స్వగ్రామం కానూరు అగ్రహారంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మరో 2 రోజుల్లో దుర్గాప్రసాద్ పెళ్లిచూపులు జరగనున్నాయి.

**మంత్రి సంతాపం**

సీతంపేటలో లారీ ఢీకొని ఇద్దరు నర్సరీ కూలీలు మృతిచెందడంపై రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ సంతాపం తెలియజేశారు. సమాచారం తెలిసిన వెంటనే కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. పోలీసులను ఆరా తీశారు. తక్షణసాయం కింద మృతుల కుటుంబాలకు రూ.10 వేల చొప్పున వ్యక్తిగతంగా ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు సాయం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.


బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేస్తున్న మంత్రి దుర్గేష్

# గ్యాస్ ఏజెన్సీలో చోరీ

నిడదవోలు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలోని విజయదుర్గ గ్యాస్ ఏజెన్సీలో శుక్రవారం రాత్రి దొంగలుపడ్డారు. అంతకు ముందు రోజు వరకు భారీ మొత్తంలో నగదు ఉందని శుక్రవారమే గ్యాస్ ఏజెన్సీ యజమానులు నగదు తీసుకుని వెళ్లిపోయినట్టు సమాచారం. దీంతో కొద్ది మొత్తంలో మాత్రమే నగదు చోరీ అయినట్టు సమాచారం. గ్యాస్ ఏజెన్సీలో జరిగిన దొంగతనంపై పోలీసులు క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలు సేకరించారు. ఈ సంఘటనపై పట్టణ ఎస్‌ఐ జగన్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నిడదవోలు విజయదుర్గ గ్యాస్ ఏజెన్సీలో వేలిముద్రలు సేకరిస్తున్న పోలీసులు

# దారిదోపిడీ దొంగలు దొరికారు

## చెందుర్తి చోరీ కేసులో ఐదుగురి అరెస్ట్

- 12.5 కిలోల వెండి, 51 గ్రాముల బంగారం స్వాధీనం
- పెద్దాపురం బంగారం షాపు నిర్వాహకుడే ప్రధాన సూత్రధారుడు
- గుమస్తా, స్నేహితులే నిందితులు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు


స్వాధీనం చేసుకున్న వెండి, బంగారం

గొల్లప్రోలు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో సంచలనం కలిగించిన దారిదోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేసి చోరీకి గురైన వెండి, బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. బంగారు దుకాణం దారుడే ఈ దోపిడీకి సూత్రధారి అని గుర్తించారు. గొల్లప్రోలు పోలీసుస్టేషన్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సర్కిల్ ఎస్‌ఐలతో కలిసి పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్ ఈ వివరాలను వెల్లడించారు.

**అసలేం జరిగింది?**

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన సమీర్ ప్రజాపత్ బాలాజీ సిల్వర్ షాపులో గుమస్తాగా పనిచేస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని బంగారు దుకాణాలకు బంగారం, వెండి వస్తువులు సరఫరా చేయడంతో పాటు ఆర్డర్లు తీసుకుంటూ ఉంటున్నాడు. జూలై 28న రాజమహేంద్రవరం నుంచి బయలుదేరి పెద్దాపురం, పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాల్లో నగల దుకాణాల నుంచి బంగారం, వెండి, నగదు తీసుకుని మోటార్‌సైకిల్‌పై చెందుర్తి సెంటర్ మీదుగా వెళ్తుండగా మార్గంమధ్యలో కల్వర్టు దగ్గర నలుగురు ఆగంతకులు వచ్చి బెదిరించి అతడి వద్ద ఉన్న 12.5కిలోల వెండి, 51 గ్రాముల బంగారం, రూ.60వేల నగదు అపహరించుకుని పరారయ్యారు. దీనిపై ప్రజాపత్ ఫిర్యాదు మేరకు గొల్లప్రోలు ఎస్‌ఐ రామకృష్ణ కేసు నమోదు చేశారు. దారిదోపిడీ ఘటనపై కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ ఏఎస్పీ పర్యవేక్షణలో పిఠాపురం సీఐ శ్రీనివాస్, సర్కిల్ నలుగురు ఎస్‌ఐల ఆధ్వర్యంలో 5 దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవరం నుంచి చెందుర్తి సెంటర్ వరకూ గల సీసీ ఫుటేజీలు సేకరించడంతో పాటు సెల్‌టవర్ల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి దర్యాప్తు సాగించారు. దీని ఆధారంగా నిందితులను గుర్తించారు. పిఠాపురం మండలం జల్లూరు వద్ద పెద్దాపురం పట్టణానికి చెందిన రౌతు గోవిందు, గనిరెడ్డి సాయిప్రసాద్, కోన సాయిబాబు, బొమ్మను విజయ్ ఆనంద్, కుక్కల శివమణికంఠను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.18.50 లక్షల విలువైన 12.5కిలోల వెండి, 51 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. 2 మోటార్‌సైకిళ్లు, ఐదు సెల్‌ఫోన్లు సీజ్ చేశారు. సమావేశంలో గొల్లప్రోలు, పిఠాపురం పట్టణ, రూరల్ ఎస్‌ఐలు ఎన్.రామకృష్ణ, మణికుమార్, జానీబాషా ఉన్నారు.

**ఫాలో చేసి ప్లాన్..**

దారిదోపిడీకి పాల్పడిన నిందితుల్లో ప్రధాన నిందితుడైన రౌతు గోవిందుకు పెద్దాపురం పట్టణంలో నగల దుకాణం ఉంది. ఇదే దుకాణంలో పనిచేస్తున్న గనిరెడ్డి సాయిప్రసాద్, అతడి స్నేహితులతో కలిసి ప్రజాపత్‌పై కొంతకాలంగా నిఘా ఉంచారు. అతడు బంగారు దుకాణాల వద్ద ఆర్డర్లు తీసుకున్న తర్వాత భారీగా వెండి, బంగారం ఉంటుందని భావించి దోపిడీకి ప్లాన్ చేశారు. కొంతకాలంగా ప్రజాపత్‌ను అనుసరిస్తూ ఆ నుపానులు తెలుసుకున్నారు. బంగారం, వెండి దొరుకుతుందని భావించి దోపిడీకి ప్లాన్ చేశారు. జూలై 28న ఒంటరిగా రావడంతో ప్లాన్ అమలు పరిచారు. అయితే వారి సెల్‌సిగ్నల్స్, సీసీ ఫుటేజీలతో బండారం బయటపడింది. బంగారు దుకాణందారుడే ఈ దోపిడీకి సూత్రధారి అని తెలియడంతో నగల దుకాణదారులు ఆశ్చర్యానికి గురయ్యారు.



# ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీ

**ఇద్దరి మృతి**

**గోపాలపురం మండలం**

**వెంకటాయపాలెం శివారున ప్రమాదం**

గోపాలపురం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. ఈ ఘటనలో చెల్లితో రాఖీ కట్టించుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో యువకుడు, వివాహ వేడుకకు హాజరై తిరిగి ఇంటికివస్తున్న వ్యక్తి మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం వాదాలకుంట గ్రామానికి చెందిన మరపట్ల సువర్ణరాజు (56) తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో జరిగే తమ బంధువుల వివాహ వేడుకలో పాల్గొని తిరిగి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి తిరిగి వస్తున్నాడు. ఇదే క్రమంలో తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన గండేపల్లి మణిశంకర్ (30) రాఖీ పండుగ సందర్భంగా దేవరపల్లి మండలం యాదవోలులో ఉన్న తన చెల్లితో రాఖీ కట్టించుకుని తిరిగి స్వగ్రామమైన పెద్దేవం వెళ్తుండగా మార్గమధ్యంలో వెంకటాయపాలెం శివారులో ఇరువైపు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మణిశంకర్ అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రగాయాల పాలైన సువర్ణరాజును హుటాహుటిన రాజమండ్రి ఆసుపత్రికి తరలించినప్పటికి ఫలితం దక్కలేదు. అయితే మణిశంకర్ వార్త తెలిసి అతడి తండ్రి శ్రీనివాస్ (54) గుండె ఆగి కన్నుమూయడం బాధాకరం.


వెంకటాయపాలెం శివారున ప్రమాద దృశ్యం

# భక్తులతో పోటెత్తిన రత్నగిరి

**సత్యదేవుడి ఆలయానికి రూ.45 లక్షల ఆదాయం**


తిరుచ్చివాహనంపై విహరిస్తున్న స్వామి,అమ్మవార్లు

అన్నవరం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వరుస సెలవుదినాలు కావడంతో సత్యదేవుడి ఆలయం భక్తులతో పోటెత్తింది. దీనికితోడు శుక్రవారం రాత్రి రత్నగిరిపై వివాహం చేసుకున్న జంటలతో పాటుగా వివిధ ప్రాంతాల్లో ఒక్కటైన నూతన జంటలు స్వామివారి వ్రతాలాచరించుకున్నారు. శనివారం 4200 వ్రతాలు జరగగా వివిధ విభాగాల ద్వారా సుమారు రూ.45 లక్షల ఆదాయం లభించింది. ఒక దశలో భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో అంత్రాలయ దర్శనాలు నిలుపుదల చేసి శీఘ్రదర్శనానికి అనుమతించారు. స్వామివారి ప్రత్యేక దర్శనానికి 2గంటలు, ఉచిత దర్శనానికి 3 గంటల సమయం భక్తులు వేచి ఉండాల్సి వచ్చింది. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈవో సుబ్బారావు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ సూచనలిచ్చారు.

**వేడుకగా తిరుచ్చిసేవ**

రత్నగిరివాసుడైన సత్యదేవుడికి శనివారం తిరుచ్చిసేవ వేడుకగా జరిగింది. ఉదయం 10గంటలకు స్వామి, అమ్మవార్లను ప్రధానాలయం నుంచి మేళతాలాలతో తూర్పురాజగోపురం వద్దకు తోడ్కొనివచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం పండితుల మంత్రోచ్ఛరణలు, భక్తుల గోవిందనామస్మరణల నడుమ ముమ్మారు తూర్పురాజగోపురం చుట్టూ ప్రదక్షిణ గావించారు.

## రాజరాజేశ్వరీగా రత్నగిరి వనదుర్గ

**ముగిసిన శ్రావణ మాసోత్సవాలు**

అన్నవరం, ఆగస్టు 9 (అన్నవరం): రత్నగిరి క్షేత్రరక్షకి వనదుర్గ ఆలయంలో శ్రావణ మాసోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. చివరిరోజున అమ్మవారు రాజరాజేశ్వరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. చివరిరోజున అమ్మవారికి పూర్ణాహుతి గావించారు. చతుర్వేద పండితుల వేదాశీర్వచనాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలందజేశారు. ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు పాల్గొన్నారు. పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యంగిర హోమం నిర్వహించారు.


రాజరాజేశ్వరీగా దర్శనమిస్తున్న వనదుర్గమ్మ

# పామాయిల్ తోటలోకి దూసుకుపోయిన కంటైనర్

**చెట్టును ఢీకొని డ్రైవర్ మృతి**

గొల్లప్రోలు రూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి చెంతనే ఉన్న పామాయిల్ తోటలోకి కంటైనర్ లారీ దూసుకుపోయిన సంఘటనలో డ్రైవర్ దుర్మరణం చెందాడు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నుంచి విశాఖపట్టణం వెళ్తున్న కంటైనర్ లారీ గొల్లప్రోలు మండలం చెందుర్తి శివారు కొత్త వజ్రకూటం వద్ద 16వ జాతీయ రహదారిపై అదుపు తప్పింది. రోడ్డుపక్కనే ఉన్న పామాయిల్ తోటలోకి దూసుకుపోయి గానుగచెట్టును ఢీకొంది. ఆ సమయంలో లారీ అతివేగంగా వెళ్లడంతో పూర్తిగా దెబ్బతింది. ప్రమాదంలో విజయవాడకు చెందిన లారీ డ్రైవర్ తుమ్మలగుంట శ్రీనివాసరావు(53) అక్కడికక్కడే మరణించాడు. అతడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. గొల్లప్రోలు ఎస్‌ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


గొల్లప్రోలు మండలం వజ్రకూటం సమీపంలో చెట్టును ఢీకొన్న కంటైనర్


మరణించిన డ్రైవర్

# లోన్ యాప్స్‌లో డబ్బులు తీసుకుని... బెట్టింగ్ యాప్స్‌లో పోగొట్టి..

**పురుగుల మందు తాగి యువకుడి మృతి**

ఎటపాక, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ లోన్ యాప్స్‌లో డబ్బులు తీసుకుని బెట్టింగ్ యాప్స్‌లో పోగొట్టిన ఆర్థిక ఇబ్బందులతో యువకుడు మృతిచెందిన ఘటన అల్లూరి జిల్లా ఎటపాక మండలం కన్నాయిగూడెం పంచాయతీలోని సీతంపేట గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతంపేట గ్రామానికి చెందిన షేక్ సాయి (26) గత 4నెలలుగా ఆన్‌లైన్‌లోని పలు రకాల లోన్ యాప్స్ ద్వారా సుమారు రూ.4 లక్షల వరకు లోన్ తీసుకున్నాడు. అయితే సొమ్ములను పలు రకాల బెట్టింగ్ యాప్స్‌లో పెట్టడంతో పోగొట్టుకుని ఆర్థికంగా నష్టపోయాడు. ఈ నేపథ్యంలో లోన్‌యాప్స్‌ల నిర్వాహకుల నుంచి ఈ ఎంఐలు చెల్లించాలంటూ తరచూ వేధింపులకు పాల్పడడంతో మానసికంగా కుంగిపోయాడు. ఈనెల 5న పురుగుల మందుతాగాడు. కుటుంబ సభ్యులు భద్రాచలంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. చికిత్సపొందుతూ శనివారం మృతిచెందాడు. కాగా సాయి జనసేన పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నాడు. సాయి మృతిపై తల్లి షేక్ ఇందిర ఫిర్యాదుతో ఇన్‌చార్జి ఎస్‌ఐ సంతోష్‌కుమార్ కేసు నమోదు చేశారు.


సాయి (ఫైల్)

# చెవిదిద్దులు బాగున్నాయని చెప్పి..

**వృద్ధురాలి బంగారపు చెవిదిద్దులతో వ్యక్తి పరారీ**

కొవ్వూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వృద్ధురాలి బంగారపు చెవిదిద్దులు దొంగిలించుకుపోయిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు కొవ్వూరు పట్టణ హెడ్‌కానిస్టేబుల్ ఆర్.సాంబమూర్తి తెలిపారు. వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం చి ట్యాల గ్రామానికి చెందిన ఊనగట్ల పుట్టాలమ్మ (70) మూడు రోజుల క్రితం కొవ్వూరు మండలం వాడపల్లిలో అక్క ఇంటికి వచ్చింది. శనివారం ఇంటికి తిరిగి పయనమైంది. వాడపల్లి సెంటర్‌లో గుర్తుతెలియని వ్యక్తిని లిఫ్టు అడిగి బండి ఎక్కింది. కొవ్వూరు పట్టణంలోని గోదావరి గట్టుపై ఉన్న గ్రామ దేవత కొవ్వూరమ్మ ఆలయం వద్దకు చేరుకునేసరికి ఆ వ్యక్తి బండి ఆపి మీ చెవిదిద్దులు బాగున్నాయి...మా అమ్మకు చేయిద్దామనుకుంటున్నాను ఒకసారి ఇస్తారా అని అడిగాడు. పుట్టాలమ్మ 3 గ్రాముల చెవిదిద్దులు తీసి ఇవ్వగా ఆ వ్యక్తి అక్కడ నుంచి పరారయ్యాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పుట్టాలమ్మ అందించిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు హెడ్ కానిస్టేబుల్ ఆర్.సాంబమూర్తి తెలిపారు.

# పరుపుల కంపెనీలో అగ్నిప్రమాదం

**రూ.40 లక్షల ఆస్తినష్టం**

మండపేట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం మారేడుబాకలో శనివారం పరుపుల కంపెనీలో అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మారేడుబాకలో లలితాదేవి ఇండస్ట్రీస్ పరుపుల కంపెనీలో శనివారం అగ్ని ప్రమాదం జరిగిందని ఫైర్ సిబ్బంది సమాచారం అందింది. దీంతో సంఘటనా స్థలానికి మండపేట ఫైర్ సిబ్బంది, రామచంద్రపురం ఫైర్ సిబ్బంది వెళ్లి రెండు ఇంజన్లతో సాయంతో మంటలను అదుపు చేశామని మండపేట ఫైర్‌స్టేషన్ ఇన్‌చార్జి అప్పారావు తెలిపారు. ఆస్తినష్టం రూ.40 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశామని చెప్పారు. కాగా తమ సంస్థలో తయారు చేసే ముడిసరుకు మిషనరీ అగ్నికి కాలిబూడిదైందని, ఇటీవల బ్యాంకులో తీసుకున్న రుణం చెల్లించామని, కంపెనీకి ఇన్సురెన్స్ కూడా లేదని తమకు తీవ్ర నష్టం కలిగిందని నిర్వాహకుడు వాపోయాడు.


మారేడుబాకలో మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

# 'శ్రీప్రకాష్'లో ఖోఖో పోటీలు

తునిరూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని శ్రీప్రకాష్ స్కూల్‌లో అంతర్ రాష్ట్ర ఖోఖో పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. క్లస్టర్-7(ఆంధ్రా, తెలంగాణ) అండర్ -14, 17, 19 బాలురు, బాలికల విభాగంలో 180 టీమ్‌లు, 2వేలమందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. పోటీలను శ్రీప్రకాష్ విద్యాసంస్థల అధినేత నరసింహరావు ప్రారంభించి క్రీడాకారులను పలకరించారు. ఈ పోటీలు 3 రోజుల పాటు జరుగుతాయని విద్యాసంస్థ సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపల్ ఎంవివిఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ అపర్ణ, ఖోఖో ఫెడరేషన్ సెక్రటరీ సీహెచ్ఎల్ఎం శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులను పలకరిస్తున్న నరసింహరావు

# నేడు తాండవ రిజర్వాయర్ నీరు విడుదల

కోటనందూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): తాండవ రిజర్వాయర్ నీటిని ఆదివారం విడుదల చేస్తామని రిజర్వాయర్ డీఈ అనురాధ తెలిపారు. ఇటీవల తాండవ కార్యాలయంలో సమావేశం జరిగింది. నారుమడులు ఎండిపోతున్న దృష్ట్యా నీటిని ఈనెల 10లోపు విడుదల చేయాలని నీటిసంఘం అధ్యక్షులు కోరడంతో విడుదల చేస్తున్నామన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 371 అడుగుల నీటిమట్టం ఉందన్నారు. ఈ రిజర్వాయర్ కాకినాడ, అనకాపల్లి జిల్లా లకు కేంద్రంగా ఉండడంతో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, హోంమంత్రి అనిత, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వస్తున్నారని ఛైర్మెన్ కరక సత్యనారాయణ తెలిపారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



నాగుల చెరువు సెంటర్‌లో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరంసిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): నాయీ బ్రాహ్మణుల కోసం సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలపై ఆనందం వ్యక్తం చేస్తూ రాజమహేంద్రవరంలోని నాయీబ్రాహ్మణులంతా కలిసి ఆయన చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. స్థానిక బైపాస్ రోడ్డులోని నాగుల చెరువు సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికారప్రతినిధి దాస్యం ప్రసాద్, సీనియర్ నాయకులు తాజంగి దేవుడు, తెలుగుయువత నగర కార్యదర్శి కందికొండ అనంత్, నాయకులు తాడి దుర్గాప్రసాద్, జామిప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా దాస్యంప్రసాద్ మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులకు ఎన్నికల ముందు ఏదైతే హామీ ఇచ్చారో... దాన్ని తుచ తప్పక అమలు చేశా రన్నారు. అలాగే ప్రతి సెలూన్ షాపునకు ఉచిత విద్యుత్‌ను 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంచడాన్ని హర్షిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి పిలుపు మేరకు ఈనెల 12న గోకవరం బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నాయీబ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యుడు వైద్యం శాంతారామ్‌కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## ఆర్టీసీ ఆస్తులు కాపాడుకోవడానికి ఉద్యమం తప్పదు



యూనియన్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి చిరంజీవి

● ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : విలువైన ఆర్టీసీ స్థలాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ వ్యాపార వేత్తలకు ధారాదత్తం చేసే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆస్తులను కాపాడుకోవడానికి ఆర్టీసీలోని అన్ని సంఘాలు ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఏపీ పీటీడీ (ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.చిరంజీవి కోరారు. శనివారం సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చిరంజీవి మాట్లాడుతూ విజయవాడ నగరం నడిబొడ్డున ఆర్టీసీ గవర్నర్‌పేట 1, 2 డిపోలు, పాతబస్టాండుకు చెందిన 4.15 ఎకరాల స్థలాన్ని లులూ షాపింగ్‌మాల్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో 137ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయాలనుకుంటే లులు షాపింగ్‌మాల్‌ను నగర శివారు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని, అభివృద్ధి చెందిన నగర నడిబొడ్డున దీన్ని ఏర్పాటు సరికాదని అన్నారు. అలాగే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడాన్ని పూర్తిగా స్వాగతిస్తున్నామని, అయితే సంస్థను ప్రైవేటీకరణవైపు నడిపించే ఇలాంటి చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

యూనియన్ నాయకులు సీహెచ్ విజయ ప్రకాష్‌బాబు, కె.త్రిమూర్తులు, ఎంఎస్ ప్రసాద్, వి.కామరాజు పాల్గొన్నారు.

## తిరంగా యాత్రలు విజయవంతం చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర

రాజమహేంద్రవరంఅర్బన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా ఈనెల 10వ తేదీ నుంచి 13 వరకు మండలాల వారీగా తిరంగాయాత్రలు, 14వ తేదీన దేశ విభజన కారణాలు, తదనంతర పరిస్థితి గురించి నేటి తరానికి తెలిసేలా ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర తెలిపారు. శనివారం రాజమహేంద్రవరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో రాజమహేంద్రవరం సిటీ, రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. దీనికి ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ బీజేపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ గురించి ముందుగా కార్యాచరణ రూపొందించామని, 13వ తేదీన రాజమహేంద్రవరంలో జాతీయ జెండాలతో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. బీజేపీ నాయకులు రేలంగి శ్రీదేవి, బొమ్ముల దత్తు, రొంగల గోపి అడబాల రామకృష్ణ, ఉన్ని కృష్ణన్, నర్సిపల్లి హారిక, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సోదరి సంతోషంగా ఉండాలి

● రాఖీ వేడుకలో ఎమ్మెల్యే వాసు



ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకి రాఖీ కడుతున్న తెలుగు మహిళలు

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రతి సోదరి వారి కుటుంబంతో సంతోషంగా ఉండాలని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా స్థానిక తిలక్‌రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన రాఖీ వేడుకలో పెద్దఎత్తున మహిళలు పాల్గొని ఎమ్మెల్యేకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా వారికి స్వీట్లను అందించారు. అనంతరం వాసు మాట్లాడుతూ ప్రతి సోదరి తన అన్న, తమ్ముడికి కట్టే రాఖీ శ్రీరామరక్షగా వుంటుందన్నారు. ఇంత మంది అక్కలు, చెల్లెళ్ల వచ్చి తనకు రాఖీ కట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఆడపడుచు సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం చూస్తుందన్నారు. అనంతరం పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు మజ్జి రాంబాబు, తెలుగు మహిళ నగర అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ, ద్వారా పార్వతి సుందరి, తురకల నిర్మల, కప్పల వెలుగు కుమారి, కానేటి కృపామణి, మీసాల నాగమణి, తుళ్లి పద్మ, మోతా నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో ఘనంగా కల్యాణోత్సవం

గోపాలపురం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : గోపాలపురంలోని నక్కిర్లమ్మ, సోమాలమ్మ కల్యాణోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యిమంది వరకు భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

## దేశ భక్తి గీతాల కార్డుల ఆవిష్కరణ



ముద్రించిన కార్డులను ఆవిష్కరిస్తున్న మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం కల్చరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక రాకా కల్చరల్ అసోసియేషన్, గోదావరి కల్చరల్ అసోసియేషన్ సంయుక్తాధ్వర్యంలో దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలోని ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులకు వందేమాతరం, జనగణమన దేశభక్తి గీతాలతో ముద్రించిన కార్డులను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ వాటిని ఆయన స్వగృహంలో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాకా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జీవీరమణ, గోదావరి కల్చరల్ అసోసియేషన్ కార్యాధ్యక్షుడు యర్రమోతు ధర్మరాజు,కోశాధికారి సూరపు రెడ్డి తాతారావు, తదితులు పాల్గొన్నారు.

## ఆశ్రమంలో గోపూజ



ఆర్యాపురం శ్రీకృష్ణ చైతన్య ఆశ్రమంలో బలరామ జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం కల్చరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్యాపురం శ్రీకృష్ణ చైతన్య ఆశ్రమంలో జరుగుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా త్రిదండి స్వామి భక్త కంకణ మన మహరాజ్ ఆధ్వర్యంలో బలరాజ జయంతి సందర్భంగా శనివారం ఉదయం గోపూజ నిర్వహించారు. కార్యక్రమంలో గోకుల్ టీవీఎస్ షోరూమ్ అధినేత ఎన్‌వీవీ సత్యనారాయణ, పీవీఎస్ కృష్ణారావు, ఆశ్రమ ఇన్‌చార్జి శ్రీపాద హరి దాస బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు. ఈనెల 16న ఆశ్రమంలో శ్రీకృష్ణాష్టమిని వైభవంగా జరుపుతున్నామని తెలిపారు.

## ఘనంగా రక్షాబంధన్



ఆశ్రమంలో రాఖీలు కడుతున్న దృశ్యం

రాజమహేంద్రవరం కల్చరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్‌క్రాస్ వలంటీర్లు, గౌతమీ జీవ కారుణ్య సంఘం అనాధశ్రమంలో శనివారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే, ఈ సంవత్సరం కూడా వలంటీర్లు బాలలకు రాఖీ కట్టారని జీవీ నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫణికుమార్,ఎస్‌కేరహమాన్,బీహెచ్‌రమాదేవి,డీ.రామకృష్ణ,ఎన్ఎస్ఎస్,రెడ్‌క్రాస్ వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

### 12న తహశీల్దార్ జీపు వేలం

కొవ్వూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): తహశీల్దార్ కార్యాలయంలోని జీపునకు ఈనెల 12వ తేదీన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్ తెలిపారు. కార్యాలయంలో అవసరం లేని ప్రభుత్వ జీపును జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం ఆర్డీఏ కార్యాలయంలో వేలం వేస్తున్నామన్నారు.

## దళితులపై వైసీపీ అరాచకాన్ని సహించం

● టీడీపీ నేత నవీన్ కుమార్



కాశీ నవీన్ కుమార్

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): దళితులపై వైసీపీ నేతల అరాచకాన్ని కూటమి ప్రభుత్వం సహించబోదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒకప్రకటన విడుదల చేశారు. తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు అనిల్ రెడ్డి, దినేష్ రెడ్డి, తదితరులు దళిత యువకుడిపై అమానుషం గా దాడి చేసి, రూమ్‌లో బంధించి కొట్టిన వీడియోలు బాధిత తండ్రికి పంపడం వైసీపీ బరితెగింపుతనానికి నిదర్శన మన్నారు. జగన్ మొదలుకొని ఆ పార్టీ ముఖ్యనేతలంతా దళిత సమాజాన్ని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళిత, బలహీన వర్గాలపై జరిగే హింసను ఎట్టిపరిస్థితుల్లోనూ కూటమి ప్రభుత్వం క్షమించదన్నారు. తక్షణమే జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## సహోద్యోగికి అండగా..



బాధితుడికి చెక్కును అందజేస్తున్న జైలు సూపరింటెండెంట్ రాహుల్ , తదితర సిబ్బంది

కేంద్ర కారాగారం సిబ్బంది ఉదారతను చాటుకొన్నారు. నక్కా విజయ్ కుమార్ కారాగారంలో హోంగార్డుగా పని చేస్తున్నాడు. ఈ మధ్య ఆరోగ్యం బాగోక ఆస్పత్రిలో పరీక్షలు చేయించు కోగా, గొంతు క్యాన్సర్ అని వైద్యులు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న సిబ్బంది తలో కొంత మొత్తం వేసుకొని రూ.1. 19 లక్షలను సేకరించారు. దాన్ని వైద్యం ఖర్చుల నిమిత్తం సూపరింటెండెంట్ రాహుల్ చేతుల మీదుగా విజయ్‌కి శనివారం అందించారు. త్వరగా కోలుకోవాలని సూపరిం టెండెంట్, సిబ్బంది ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో డీఎస్ రాజ్‌కుమార్, హెడ్ వార్డర్ సతీశ్, పి.సురేశ్, నరసింహులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

- రాజమహేంద్రవరం (ఆంధ్రజ్యోతి)

# ప్రతి నియోజకవర్గంలో ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలి

● కలెక్టరేట్ వద్ద ధర్నా

ఎరుకుల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి



కలెక్టరేట్ వద్ద గిరిజన కర్రసాము, కత్తిసాము చేస్తున్న ఏపీ ఎరుకుల సంక్షేమ సంఘ నాయకులు

రాజమహేంద్రవరం రూరల్ ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రతి నియోజకవర్గంలో ఎస్టీ కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని ఏపీ ఎరుకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవం సందర్భంగా బొమ్మూరు కలెక్టరేట్ వద్ద నూతనంగా నిర్మించనున్న జిల్లా గిరిజన భవన్ వద్ద సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మానుపాటి రామకృష్ణ ఆధ్వర్యంలో కర్ర సాము, కత్తిసాము, విన్యాసాలు, సంప్రదాయ గిరిజన నృత్యాలు, పోరాట ప్రదర్శనలతో ర్యాలీ నిర్వహించారు. గిరిజన జనాభా పెరిగినందున గిరిజన రిజర్వేషన్ శాతాన్ని 6నుంచి 10శాతానికి పెంచాలని కోరారు. ప్రభుత్వం గిరిజన భవన నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలన్నారు. గిరిజన వసతి గృహాల్లో సదుపాయాలు మెరుగుపర్చాలని, రాయితీల ద్వారా గిరిజనులకు వ్యాపార అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలన్నారు. ఆదివాసీ స్ఫూర్తి ప్రధాత ఏకలవ్య జన్మ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా జరపాలని కోరారు. అనంతరం ఏపీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అమలదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీలతో పోల్చితే ప్రభుత్వ పరంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో మైదాన ప్రాంత గిరిజనులకు అన్యాయం జరుగుతుందన్నారు. జీవోనెం 3ను సుప్రీంకోర్టు కొట్టి వేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం మైదానం ప్రాంత గిరిజనుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తోందన్నారు. మైదాన ప్రాంతాల్లో బీసీఏ గ్రూప్‌లో ఉన్న పాములోళ్లు, మందులోళ్లు తప్పుడు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలతో ప్రభుత్వాల నుంచి లబ్ధి పొందుతున్నారని, వాటిని నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఎస్టీ కుల సంఘాలతో జేఏసీ ఏర్పాటుచేసి తప్పుడు కుల ధ్రువపత్రాలపై, గిరిజన సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్టీ కుల సంఘాల నాయకులు కుంభ రాంబాబు, భారతి మాచరయ్య, మానుపాటి వెంకటేశ్వరరావు, వేలుబడి వెంకటేశ్వరరావు, మానుపాటి నాగమణి, కాట శ్రీనివాసు, భారతి నాగేశ్వరరావు, సమ్మటం పాపారావు, సింగం బాబ్జీ, మానుపాటి రమేష్ పాల్గొన్నారు.

## వెంకన్నకు మహాపూర్ణాభిషేకం

దివాన్‌చెరువు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): కలియుగదైవం వేంకటేశ్వరస్వామి జన్మ నక్షత్రం శ్రవణానక్షత్రం, శ్రావణపౌర్ణమి పురస్కరించుకుని దివాన్‌చెరువులోని డీబీవీరాజు టౌన్‌షిప్‌లోని ఆలయంలో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి మూలవిరాట్‌కు శనివారం మహాపూర్ణాభిషేకం జరిగింది. స్వామివారికి తులసిమాలలతో అర్చనలు, సర్వశాంతిని కోరుతూ మహాసుదర్శన హోమం నిర్వహించినట్టు ఆలయ ప్రధాన అర్చకుడు ఖండవిల్లి రాధాకృష్ణ మాచార్యులు తెలిపారు. స్వామివారికి జరిగిన అభిషేకాలు, పూజాకార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### గాడాల పీఏసీఎస్ చైర్మన్‌గా మోహన్‌రావు



కోరుకొండ, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): గాడాల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం త్రిమెన్ కమిటీ చైర్మన్‌గా పడాల మోహనరావు నియమితులయ్యారు. అలాగే ఇద్దరు సభ్యులను నియమించారు. గాడాల, మధురుపూడి, నిడిగట్ల గ్రామాల రైతులు గాడాల సొసైటీలో సభ్యులుగా ఉన్నారు. చైర్మన్‌గా తనను ఎంపిక చేయడంపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, టీడీపీ ఇన్‌చార్జ్ బొడ్డువెంకటరమణ చౌదరి, బీజేపీ ఇన్‌చార్జ్ నీరుకొండ వీరన్న చౌదరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రైతుల అభ్యున్నతికి కృషి చేస్తానని మోహన్‌రావు పేర్కొన్నారు.

## కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి



మాట్లాడుతున్న బొజ్జ రామకృష్ణ

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): క్వారీసెంటర్‌లో గతంలో అప్పటి రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శంకుస్థాపన చేసిన శ్రామిక భవనాన్ని కూటమి ప్రభుత్వ హయాంలో పూర్తి చేయాలని తాము కోడం తప్పా అని గోదావరి ఎలక్ట్రికల్ యూనియన్ అధ్యక్షుడు బొజ్జ రామకృష్ణ ప్రశ్నించారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంద రోజుల్లో తమ కోర్కెలు నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని నాడు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు హామీ ఇచ్చారన్నారు. సుమారు 400రోజులు దాటినా ఇంత వరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. శ్రామిక భవనం పూర్తిచేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును మూడుసార్లు కలిసామని, అయితే తనను వైసీపీ వాళ్లమని నిందించి బయటకు పంపించారని అన్నారు. ఇప్పటికైన శ్రామిక భవనాన్ని పూర్తి చేయాలని కోరుతున్నామన్నారు. ఇక తాను ఎలక్ట్రీషియన్ కాదని, కమీషన్ కోసం కక్కుర్తిపడతానన్న యాళ్ల శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కమీషన్లకు కక్కురిపడినట్టు యాళ్ల నిరూపించగలరా అని మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా తాను సంక్షేమబోర్డును పునరుద్ధరించాలని పోరాడినట్టు గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న క్లయిమ్స్ చెల్లించాలని, కార్మికులకు సెస్సు చెల్లించాలని డిమాండ్ చేసారు. సమావేశంలో కార్మిక నాయకులు ఆశపు శ్రీనివాసరావు, ఎస్ వైకుంఠరావు, పివిజయకుమార్, చక్రరావు, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల డీఏ బకాయిలు ఇప్పించండి

ఏపీఈపీడీసీఎల్ రిటైర్డ్ ఉద్యోగులు

రాజానగరం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రెండేళ్లుగా నిలిచిపోయిన డీఏ బకాయిలను తక్షణమే ఇప్పించాలని ఏపీఈపీడీసీఎల్ రిటైర్డ్ ఉద్యోగులు కోరారు. ఈసందర్భంగా శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. రెండేళ్లుగా 4డీఏలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం 6నెలలకు డీఏలు విడుదల చేసి నెలసరి వాయిదాలు బకాయిల రూపంలో ఇచ్చేవారన్నారు. ఈవిషయమై యూనియన్లు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయిందన్నారు. నిత్యావసర ధరలు, కూరగాయల ధరలు ఆకాన్నంటుతున్న తరుణంలో తమకు రావాల్సిన డీఏ బకాయిలు ఇప్పించాలన్నారు. 2026 పీఆర్సీలో కూడా తమకు న్యాయం చేయాలని ఏపీఈపీడీసీఎల్ రిటైర్డ్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## సిబ్బంది సమస్యతో వైద్య సేవల్లో జాప్యం

● వైద్యాధికారిణి రామలక్ష్మి

- ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గోకవరం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): గోకవరం ప్రభుత్వాసుపత్రిలో సిబ్బంది కొరతతో వైద్య సేవలందించడంలో కొంచెం జాప్యం జరుగుతుందని మెడికల్ ఆఫీసర్ జాన్సీ తెలిపారు. 'ఆంధ్రజ్యోతి'లో ఈనెల8న ప్రచురితమైన 'జ్వరాలతో వణుకుతున్న గోకవరం' కథనానికి ఆమె స్పందించారు. గోకవరం పీహెచ్‌సీని ఇటీవల ప్రభుత్వం సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేసిందన్నారు. దీంతో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. రోజుకు 250నుంచి 300మంది రోగులు వైద్య సేవలు పొందుతున్నారన్నారు. అయితే రోగుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బంది లేరన్నారు. ల్యాబ్ టెక్నీషియన్‌కు సంబంధించి రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. సమీప కేంద్రం నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన ఒక ల్యాబ్ టెక్నీషియన్ మాత్రమే విధులు నిర్వహించడంతో వైద్యసేవలు అందించడంలో స్వల్ప ఆలస్యం జరుగుతుందన్నారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ సమర్థవంతంగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. సిబ్బంది కొరతపై ఉన్నతాధికారులకు నివేదిక అందించామన్నారు.

### టీడీపీ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా గుబ్బరాజు



గోకవరం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): టీడీపీ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా రంపయర్రంపాలేనికి చెందిన వరసాల గుబ్బరాజును నియమించారు. దళితుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### దోసకాయలపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా గంగాధర్



కోరుకొండ, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): దోసకాయలపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్‌గా నూదిన గంగాధర్, త్రిసభ్య కమిటీలో సభ్యులుగా కర్రి రాజారావు, గళ్ల శ్రీను నియమితులయ్యారు. చైర్మన్‌గా తనకు అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, టీడీపీ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణచౌదరి, బీజేపీ ఇన్‌చార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి, కూటమి నాయకులకు గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు. రైతుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు

అనపర్తి, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): సోదర బంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి వేడుకలు మండలంలో నిర్వహించారు. సోదురులకు మంచి జరగాలని కోరుకుంటూ సోదరీమణులు రాఖీలు కట్టారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని ఆనందంగా గడిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మండలంలో పలు స్వీట్ల దుకాణాలు కళకళలాడాయి. ఆలయాలు

**దివాన్‌చెరువు, ఆంధ్రజ్యోతి):** ప్రేమానురాగాలమధ్య ఆనందంగాశనివారం రాఖీ పౌర్ణమిని జరుపుకున్నారు. అన్నలకు చెల్లెళ్లు, తమ్ముళ్లకు అక్కలు రాఖీలు కట్టి హారతులు ఇచ్చి తీపి తినిపించారు. వారి దీర్ఘాయుష్షు, శ్రేయస్సు కోరుకున్నారు. సోదరీమణులను ఎల్లవేళలా రక్షిస్తామని ప్రమాణం చేసారు. అలాగే స్నేహితులు, బంధువులు, రక్షకులకు కుడా రాఖీ కట్టారు. దూరప్రాంతాల్లో ఉన్న వారు సోదరీమణుల ఇళ్లకు వెళ్లి రాఖీలు కట్టించుకున్నారు. హిందూ ధర్మంలో యజ్ఞోపవీతం (జంధ్యం) ధరించే ఆచారం ఉన్న వారు శ్రావణపౌర్ణమిని జంధ్యాల పౌర్ణమిగా జరుపుకుంటారు. పాత జంధ్యాన్ని తీసివేసి కొత్తదానిని ధరించారు.

**బిక్కవోలు,(ఆంధ్రజ్యోతి):** అన్నా చెల్లెళ్ల-అక్కా తమ్ముళ్ల ప్రేమాను బంధాలకు ప్రతీక రక్షాబంధన్ అని బిక్కవోలు బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విద్యాలయం బీకే లక్ష్మి తెలిపారు. బిక్కవోలు బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఒక్కరిలో సోదర భావం ఉన్నప్పుడే ప్రపంచంలో శాంతి నెలకొంటుందన్నారు. మండలంలో చెల్లెళ్లు అన్నలకు, అక్కలు తమ్ముళ్లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## అనాథ వృద్ధుడికి స్వర్ణాంధ్రలో ఆశ్రయం



అనాథ వృద్ధుడుకి ఆశ్రయం ఇస్తున్న స్వర్ణాంధ్ర నిర్వాహకుడు రాంబాబు

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం కృపమార్కెట్‌లో బంగారం పనిచేసే గన్నవరపు మనిబాబు తన కుటుంబ సభ్యులను కోల్పోయి అనాథగా మారాడు.. ఆ వృద్ధుడి దీనస్థితిని తెలుసుకున్న రాజమహేంద్రవరం లాలాచెరువు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ నిర్వాహకుడు గుబ్బల రాంబాబు ఆ వృద్ధుడికి ఆశ్రయం కల్పించారు. శనివారం ఆ వృద్ధుడ్ని వారి సమీపం బంధువులు కోరుకొండ మండలం బుల్లెద్దులపాలెం గ్రామానికి చెందిన వారు మనిబాబును తీసుకుని వచ్చి పరిస్థితిని రాంబాబుకు వివరించారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి ఆశ్రయం కల్పించారు. ఏమైందో తెలియదుగాని మనిబాబు భార్య, కుమారుడు, కుమార్తెకు దూరమై ఎక్కడికో వెళ్లిపోయాడని బంధువులు అతడు మృతి చెందిఉంటాడని భావించిన నేపథ్యంలో 20ఏళ్ల తర్వాత స్వగ్రామానికి తిరిగి రావడంతో అంతా ఆశ్చర్యపోయారని బంధువులు తెలిపారు. అయితే మునిబాబు భార్య, కుమారుడు ఇప్పటికే మరణించడంతో అతను అనాథగా మిగిలాడు. దిక్కుతోచని స్థితిలో మనిబాబు అమ్మమ్మగారి ఊరు బుల్లెద్దుపాలెం గ్రామానికి రావడంతో దూరపు బంధువులు గుర్తించారు. అతడ్ని బంధువులు రాజయండ్రి తీసుకువచ్చి స్వర్ణాంధ్రా రాంబాబుకు అప్పగించారు.

## సారా బట్టీపై దాడి.. ఒకరి అరెస్టు



స్వాధీనం చేసుకున్న బెల్లపు ఊటతో పాటు సారా

గోకవరం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): తిరుమలాయపాలెం గ్రామ శివారున నిర్వహిస్తున్న సారా బట్టీపై శనివారం దాడి చేసినట్లు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు. గండిబోయిన వీరమహేంద్రను అరెస్టు చేసి రాజమహేంద్రవరం కోర్టులో హాజరుపర్చామన్నారు. 800లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 10లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు.

### 14న వాహనాలకు వేలం

కొవ్వూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కొవ్వూ రు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో సారా, ఇతరనేరాల్లో పట్టుబడిన మోటారు వాహనాలకు ఈనెల 14వ తేదీన వేలంపాట నిర్వహిస్తున్నట్టు ఎక్సైజ్ సీఐ జీ.సత్యనారాయణ తెలిపారు. ఆసక్తి కలిగినవారు రూ.5000 ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చునన్నారు. ఆధార్‌కార్డు తప్పనసరిగా అందించాలన్నారు. పాటలో వాహనం పాడుకోనివారికి ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లిస్తామన్నారు. వేలం పాటలో వాహనాలు పాడుకున్న వ్యక్తులు అదేరోజు వేలం సొమ్ముతో పాటు 18శాతం జీఎస్టీ చెల్లించాలన్నారు. రెండుచలానాలు వేర్వేరుగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జీఎస్టీ నెంబర్‌కు జమ చేయాల్సిఉంటుందన్నారు. వివరాలకు 9440902430 నెంబర్‌ను సంప్రదిచాలన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
ఆదివారం 10 ఆగస్టు 2025 | 5





# పంచప్రాణాలు పోయాయి!




రెప్పపాటులో ప్రమాదాలు జరిగిపోతున్నాయి.. ప్రాణాలు పోతున్నాయి..శనివారం జరిగిన రెండు ప్రమాదాల్లో ఐదుగురు మృత్యువాత పడ్డారు. రక్షా బంధన్ కట్టించుకునేందుకు చెల్లి ఇంటికి వెళుతున్నా నాన్నా అని చెప్పి వెళ్లాడు..అదే చివరి మాట అవుతుందని ఆ తండ్రి అనుకోలేదు.. చెల్లి వద్దకు వెళ్లాడు..రక్షాబంధన్ కట్టించుకున్నాడు.. తిరిగి ఇంటికి పయనమయ్యాడు.. ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.. ఆ వార్త తండ్రి చెవిన పడింది.. అంతే ఉన్న చోటనే కుప్పకూలిపోయాడు.. దీంతో తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. ఈ ప్రమాదంలో మరొక వ్యక్తి కూడా మృతిచెందాడు. రోజూలాగే నర్సరీలో పనికి వేర్వేరు బైక్‌లపై పది మంది కూలీలు బయలుదేరారు.. వేగంగా క్వారీ లారీ వెనుక నుంచి బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరూ రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతిచెందారు.. ఒకరికి భార్య, కుమారుడు ఉండగా.. మరొకరికి వివాహం కాలేదు.. మరో రెండు రోజుల్లో పెళ్లి చూపులకు వెళదామనుకునే లోపునే ప్రమాదం జరగడంతో కుటుంబీకులు కన్నీటి పర్యంతమవుతున్నారు.. దీంతో కానూరు అగ్రహారంలో విషాదం నెలకొంది.

8

# గాజుల తల్లీ.. దుర్గమ్మ

శ్రావణమాసం సందర్భంగా అమ్మవార్ల ఆలయాలు భక్తజనంతో కిటకిటలాడుతున్నాయి.. మహిళలు ఆలయాల్లో సామూహిక కుంకుమ పూజలు, పారాయణలు చేస్తున్నారు. ఆలయాలకు పువ్వులతో ప్రత్యేక అలంకరణలు చేస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లు ప్రత్యేక అలంకరణల్లో దర్శనమిస్తున్నారు.. తాళ్లపూడిలో కనకదుర్గమ్మకు శనివారం లక్ష గాజులతో ప్రత్యేకంగా అలంకారం చేశారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

ఆదివారం ప్రత్యేకం



# ఆలోచించండి.. అమ్మా నాన్న!

## దరఖాస్తు.. చేయండిలా..



పిల్లలు లేని దంపతులు, పిల్లలు ఉండి ఇంకా కొంతమందిని పెంచగలం అనుకునే వారు ఈ ఫోస్టర్ కేర్ ద్వారా రెండేళ్ల కాలపరిమితితో తాత్కాలిక దత్తత పొందవచ్చు. రెం డేళ్లు పూర్త యిన తర్వాత ఇరువురికి సమ్మతమైతే తాత్కాలిక దత్తత కొనసాగించొచ్చు. ఫోస్టర్ కేర్‌కు ఆన్‌లైన్‌లో www.cara.nic. inలో దరఖాస్తు చేసుకోవాలి. ముందుగా వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలి. ప్రస్తుత కుటుంబ ఫొటో, గుర్తింపు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలు అందించాలి. మెడికల్ సర్టిఫికెట్‌తో పాటు ఆదాయ ధ్రువీకరణ తప్పనిసరి. దంపతులైతే వివాహ ధ్రువీకరణ పత్రం, వేరుపడితే విడాకుల కోర్టు ఆదేశాలు, సమాజంలో పే రు న్న ఇద్దరు వ్యక్తుల హామీ అవసరం. గ్రూప్ ఫోస్టర్ కేర్ అవకాశం ఉంది. 8 మంది వరకు పిల్లలను గ్రూపుగా దత్తత తీసుకునే అవకాశం ఉంది.రెండేళ్ల వ్యవధిలో పిల్లల ఇష్టం లేదా పెంచిన వ్యక్తుల పెంపకం సరిగా లేదని నిర్ధారణకు వస్తే తక్షణమే దత్తత రద్దు చేస్తారు. గతంలో నుంచి అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 18 నెలల వయసు ఉన్న అనాథలను దత్తత ఇచ్చేవారు ఫోస్టర్ కేర్‌లో బాలల సంరక్షణ, వసతి గృహాల్లో మగ్గిపోతున్న పిల్లలను కారా అనే వెబ్‌సైట్ ద్వారా దత్తత తీసుకోవచ్చు.

కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే పిల్లలు.. అవును ఇది నిజమే.. ఆ తల్లి నవమాసాలు కష్టపడి మోయాల్సిన అవసరం లేదు.. ఆసు పత్రుల చుట్టూ తిరగాల్సిన పనీ లేదు..కాస్త పెద్ద మనసుతో ఆలోచిస్తే అమ్మా నాన్న స్థానం దక్కుతోంది.. బిడ్డను ప్రేమగా పెంచుకోవచ్చు. మీరు చేయాల్సిందల్లా ఏమిటంటే.. ఒక చిన్నారిని దత్తత తీసుకోవడమే.. అదీ శాశ్వతంగా కాదండోయ్.. రెండేళ్ల పాటు ఆ చిన్నారిని ప్రేమగా చూడండి.. నచ్చిందా శాశ్వతంగా దత్తత తీసుకోవచ్చు.. లేదంటే మళ్లీ వెనక్కు ఇచ్చేయవచ్చు. ఈ మేరకు కేంద్రం ఫోస్ట ర్ కేర్(తాత్కాలిక సంరక్షణ) అంటూ ఒక కొత్త పథకం అందుబాటులోకి తెచ్చిం ది..అమ్మా నాన్న ఆలోచించండి...సరోగసి సెంటర్లకు ఎందుకు దండగ..'ఒక బిడ్డను దత్తత తీసుకోండి'.

(కాకినాడ - ఆంధ్రజ్యోతి)

## కలిసొచ్చే కాలానికి.. నడిచొచ్చే పిల్లలు

- సరోగసి సెంటర్లకు ఎందుకు దండగ
- నవమాసాలు మోయనక్కర్లెద్దు
- దత్తత తీసుకోండి మనసు నిండుగా
- కేంద్ర ప్రభుత్వం ఫోస్టర్ కేర్ స్కీమ్
- రెండేళ్లకు తాత్కాలిక దత్తత
- ఆరేళ్ల నుంచి 18 ఏళ్ల పిల్లలు
- నచ్చితేనే శాశ్వత అడాప్షన్
- ఎవరికి నచ్చకపోయినా రద్దు
- ఆత్మీయతను పెంచడమే లక్ష్యం
- కారా వెబ్‌సైట్‌లో దరఖాస్తు

పిల్లలు లేరని ఎంతో మంది బాధపడుతుంటారు.. మొక్కని దేవుడు ఉండడు..వెళ్లని ఆలయం ఉండదు.. వేసుకోని మందులు ఉండవు.. దేవుడిపై భారం వేసి సూటిపోటి మాటలు పడుతూ నిత్యం కన్నీళ్లతో కాలం వెళ్లదీస్తూ ఉంటారు.బిడ్డలు కావాలని వెయ్యి కళ్లతో ఎదురు చూస్తూ ఉంటారు.పలువురు లక్షలు తగ లేసి సరోగసీ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతుంటారు.. మా రక్తమే కావాలంటూ పట్టుబడుతుంటారు.. ప్రస్తుతం సరోగసీ ఆసుపత్రుల్లో మాయాజాలం చూస్తుంటే అసలు పుట్టిన బిడ్డ ఎవరి బిడ్డ అనే ఆలోచన రాక మానదు.అంత కష్టపడి.. ఆరోగ్యం పాడు చేసుకుని బిడ్డను కనాలా.. ఒకరిని దత్తత తీసు కుని పెంచుకుంటే బిడ్డకాదా..? 9 నెలలు మోసి కంటేనే బిడ్డ అవుతుందా? ప్రేమగా పెంచినా బిడ్డే కదా.. కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే ఆలోచించింది.. ఒక కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది..అనాథాశ్రమంలో బిడ్డను దత్తత తీసుకున్నా జీవితాంతం పెంచాల్సిన అవసరం లేదు. మొదట రెండేళ్ల పాటు పెంచవచ్చు.. మ నకు అన్నీ నచ్చితేనే శాశ్వతంగా దత్తత తీసుకోవచ్చు. లేదంటే ఎక్కడి నుంచి తీసుకొచ్చా రో అక్కడే వదిలేయవచ్చు. సంతానం లేని తల్లిదండ్రులు..అమ్మానాన్నల ప్రేమానురాగాలు అం దుకోలేని పిల్లలకు మధ్య ఆత్మీయ అనుబంధాన్ని కల్పిస్తూ.. తల్లిదండ్రుల ఆదరణ లేని పిల్లలకు తాత్కాలిక సంరక్షణ అందించే వ్యవ స్థను కేంద్ర ప్రభుత్వం తెచ్చింది. అదే ఫోస్టర్ కేర్.

### దత్తత ఇచ్చేది వీరినే..

6- 12 ఏళ్ల మధ్య ఉన్న పిల్లలను దత్తత తీసుకునే తల్లిదండ్రుల వయసు 35 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండాలి. 12-18 ఏళ్ల మధ్య వయసు ఉన్న పిల్లలను దత్తత తీసుకునే తల్లిదండ్రుల వయసు 35-60 ఏళ్ల మధ్య ఉండాలి. చిన్నపిల్లలను దత్తత తీసుకుంటే ఆ బాలల సంరక్షణకు ఒక్కొ క్కరికి నెలకు రూ.4 వేలు చొప్పున రెండేళ్ల పాటు ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మొత్తం బాలల విద్య, ఆరోగ్యపరమైన అవసరాల కోసం వెచ్చించాల్సి ఉంది. సోదర, సోదరి బంధాలతో ముడిపడి ఉన్న అనాథలను విడదీయరు.

### అమ్మా నాన్నలకో అవకాశం..

6 నుంచి 18 ఏళ్లలోపు పిల్లలను రెండేళ్ల పాటు పెంచి..అనంతరం శాశ్వతంగా దత్తత పొందే అవకాశం ఈ ఫోస్టర్ కేర్ ద్వారా కలుగుతోంది.పిల్లలు వివిధ కారణాల వల్ల తమ కుటుంబాలకు దూరంగా ఉన్నప్పుడు ఫోస్టర్ అడాప్షన్ తల్లిదండ్రులు, వారి ప్రేమ, ఆప్యాయత అందించాలి.పిల్లలను ప్రేమగా పెంచాలి. విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అటువంటి బాలబాలికలు, తల్లిదండ్రులు ఎవరైనా ఉంటే గుర్తించే పనిలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులు ఉన్నారు. అభాగ్యులు, అనాథలకు ఈ పథకం ఒక వరమని చెప్పొచ్చు. కొన్ని రోజుల పాటు తమకు నచ్చిన జీవితాన్ని అనుభవించే అవకాశం ఉంది. సంతానం లేని తల్లిదండ్రులకు అమ్మా నాన్న అని పిలిపించుకునే అవకాశం ఉంది.

### ఎవరు అర్హులంటే..

దత్తత తీసుకునే వ్యక్తి కచ్చితంగా భారతీయ పౌరుడై ఉండాలి. దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉండకూడదు. భావోద్వేగాల నియంత్రణ లేని వ్యక్తులకు దత్తత ఇవ్వరు. ఫోస్టర్ కేర్ ఆశించే తల్లిదండ్రులు ఆర్థికంగా సామర్థ్యం కలిగి ఉండాలి. ఏదైనా నేరపూరిత చర్యలో దోషిగా నిర్ధారించి ఉండకూడదు. పిల్లల హక్కుల ఉల్లంఘన కేసుల్లో నిందితులు లేదా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు దత్తత తీసుకోవడానికి అనర్హులు.

**అనాథలకు అమ్మా నాన్నను ఇస్తాం..**

అనాథ బాలల జీవితాలకు తల్లిదండ్రుల ప్రేమను అందించడంతో పాటు దంపతుల జీవితాల్లో పిల్లలు లేని లోటు తీర్చి వారి జీవితాలను సంపూర్ణం చేయడమే ఫోస్టర్ కేర్ లక్ష్యం. ఈ పథకం ఎంతో మందికి పిల్లలు లేని లోటు తీర్చుతుందనడంతో సందేహం లేదు.
- సీహెచ్ వెంకట్రావు, కాకినాడ జిల్లా బాలల పరిరక్షణాధికారి



**ఇది తాత్కాలిక దత్తత విధానం**

ఫోస్టర్ కేర్ తాత్కాలిక దత్తత ప్రక్రియ. దీన్ని శాశ్వత దత్తత విధానంగాను మార్చుకోవచ్చు.దత్తత కావాలనుకునే వారు బాలల పరిరక్షణ అధికారి సీహెచ్ వెంకట్రావును, జిల్లా బాలల సంరక్షణాధికారి కె.విజయను సంప్రదించాలి.
- సీహెచ్ లక్ష్మి, పీడీ, ఐసీడీఎస్ కాకినాడ జిల్లా



గిరిజన విద్యార్థినులతో జేసీ చిన్నరాముడు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తదితరులు

# నేటికీ వెనుబడిన ఆదివాసీలు



గిరిజన నృత్యం

- విద్యతోనే ఆదివాసీల ఉనికి
- చరిత్రకు వారే నిలువుటద్దం
- ఆదివాసీల దినోత్సవంలో జేసీ

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీలు నేటికీ అనేక రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారంతా విద్య ద్వారానే నాగరిక సమాజంలో కలిసి తమ హక్కులను,ఉనికిని కాపాడుకోగలుగుతారని జేసీ ఎస్.చిన్నరాముడు అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. సమష్టి జీవన పద్ధతులు, పరస్పర సహకారంతో పాటు, ప్రాచీన చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే జీవనశైలి ఆదివాసులు సొంతమన్నారు. గిరిపుత్రులు చిన్నతనం నుంచే తగిన లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు తగిన సాధన, శ్రమ ద్వారా వాటిని చేరుకోవాలన్నారు. అదనపు ఎస్పీ ఏవీ సుబ్బరాజు మాట్లాడుతూ గిరిజనులు తమ హక్కులపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉదయం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుంచి వై.జంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఆదివాసీ విద్యార్థినీ విద్యార్థులతో కలసి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, జేసీ చిన్నరాముడు సంప్రదాయ నృత్యం చేశారు. అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, కొమరం భీమ్, బిర్సా ముండ, ఏకలవ్యుడు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఇన్‌ఛార్జి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి బి.శశాంక, రేణుక నాయక్, డిప్యూటీ కలెక్టర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, గిరిజన సంఘాల నాయకులు కుర్ర శ్రీనివాసరావు, కప్ప సత్తి వెంకటరమణ, దేవర రాముడు తదితరులు పాల్గొన్నారు.



## నిలకడగా గోదావరి

ధవళేశ్వరం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి):గత నాలుగు రోజులుగా గోదావరి నిలకడగా ప్రవహిస్తుంది. శనివారం సాయంత్రానికి కాటన్ బ్యారేజీ వద్ద 1,17,571 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.నీటిమట్టం 10.80 అడుగులుగా నమోదైంది.వ్యవసాయ అవసరాలకు తూర్పు డెల్టాకు 4700 క్యూసె క్కులు, మధ్య డెల్టాకు 2700 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టా ప్రధాన పంట కాలవకు 7000 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.



# తంటికొండ వెంకన్నకు జలాభిషేకం



గోకవరం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): తంటికొండలో శ్రీదేవి భూదేవి సతమేత శ్రీ వెంకటేశ్వరస్వామివారికి 12 పుణ్య నదుల నీటితో జలాభిషేకం చేశారు. స్వామి జన్మ నక్షత్రం, శ్రావణ మాసం, శ్రావణ పౌర్ణమి శనివారం అద్భుతమైన పర్వదినం కావడంతో భక్తులు వందలాదిగా వచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోడలు జ్యోతుల లక్ష్మీదేవి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర ఆధ్వర్యంలో వేలంకికి చెందిన నీలగిరి కాశీ సత్యనారాయణమ్మ(బేబీ) దంపతులు జలాభిషేకం చేపట్టారు. భారతదేశంలో 12 ప్రధాన పవిత్ర పుష్కర నదులైన గంగ, యమున, సరస్వతి, గోదావరి, నర్మద, సింధు, కావేరి, కృష్ణ, తపతి, తుంగభద్ర, బీమ, ప్రాణహిత నదీ జలాలతో స్వామికి అభిషేకం చేశామన్నారు. అనంతరం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర సహిత మహా సుదర్శన యాగం వైభవంగా చేశారు. భక్తులకు అన్న దానం చేసి..తీర్థ ప్రసాదాలు అందించారు.

# డ్రోన్ కళ్లు.. పట్టేస్తున్నాయ్!






ఎవరూ చూడడం లేదు కదా! అనుకొని చట్టాన్ని ఉల్లంఘిస్తామంటే డ్రోన్ కన్ను టక్కున పట్టేసి కటకటాల్లోకి నెట్టేస్తోంది.. ఇప్పటికే సారాపై డ్రోన్ సమరశంఖం పూరించింది.. పలు కేసులు నమోదయ్యాయి..మరో వైపు గంజాయి బ్యాచ్‌ల ఆటకట్టిస్తున్నారు.. ఇంకో వైపు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. జిల్లా పోలీసులు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ అసాంఘిక వ్యక్తుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నారు. ప్రతీ పోలీస్ స్టేషనులో ఇప్పటికే సిబ్బందికి డ్రోన్ నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. డ్రోన్లను కూడా ఏర్పాటు చేశారు. దీంతో నేరాల కట్టడికి డ్రోన్ కన్నులతో నిఘా పెడుతున్నారు. సమస్యాత్మక, బహిరంగ, నిర్మానుష్య, గోదావరి పరీవాహక ప్రాంతాలు, పాడుబడిన భవనాలు, శివారు తోటలు వంటి ప్రదేశాల్లో నిరంతరం డ్రోన్లు గస్తీ కాస్తున్నాయి. గంజాయి వినియోగం, బహిరంగ ప్రాంతాల్లో మద్యం తాగడం, పేకాట, ఈవ్ టీజింగ్ వంటి వాటిని ముందుగానే పసిగట్టి నిమిషాల్లో అక్కడికి పోలీసులు చేరుకొని చర్యలు చేపడుతున్నారు. ఒకవేళ పరుగు పెట్టి తప్పించుకున్నా అప్పటికే డ్రోన్ కెమెరాలు తీసిన ఫొటోల ఆధారంగా అరెస్టు చేసి జైలుకు పంపుతున్నారు. డ్రోన్లతో నిఘాను మరింత పటిష్టం చేస్తామని ఎస్పీ నరసింహ కిశోర్ స్పష్టం చేస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నారు. - రాజమహేంద్రవరం(ఆంధ్రజ్యోతి)



# ఆత్మీయ బంధం

రాఖీ పండుగ ఆనందమే వేరు.. అన్నా చెల్లెళ్లకు నిజమైన పండుగ.. ఆ రోజు రానే వచ్చింది.. అంతటా ఆనందమే.. శనివారం ఉదయం నుంచి ఒక్కటే సందడి.. అన్నలకు చెల్లెళ్లు రాఖీలు కట్టారు.. ఆశీర్వాదాలు అందుకున్నారు.. ఎక్కడెక్కడో ఉన్న చెల్లెళ్లు సైతం అన్నల వద్దకు చేరుకుని రాఖీలు కట్టారు. కొంత మంది అన్నలు చెల్లెలి ఇంటికెళ్లి రాఖీ కట్టించుకున్నారు.. ఒకరికొకరు బహుమతులు ఇచ్చిపుచ్చుకున్నారు. ఉండ్రాజవరంలో మంత్రి దుర్గేష్‌కు తెలుగు మహిళలు పెద్ద ఎత్తున రాఖీలు కట్టారు. - వివరాలు 8లో

# ఇక కట్టుదిట్టం

ఆంధ్రజ్యోతి కథనంతో సెంట్రల్ జైలు అధికారులు మేల్కొన్నారు.. నిన్న మొన్నటి వరకూ వైసీపీ నాయకులు సెంట్రల్ జైలు గేటు వరకు వచ్చి హల్‌చల్ చేసిన ఘటనలు ఉన్నాయి. దీనిపై ఆంధ్రజ్యోతి కథనం రావడంతో జైలు వద్ద ఇలా బారికేడ్లు ఏర్పాటు చేశారు..



# ముందడుగు

గోపాలపురం నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ముగిసింది.. ఈ సందర్భంగా శనివారం నల్లజర్లలో నియోజకవర్గ ముగింపు సభ నిర్వహించారు.. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వెంట నడిచారు.. కూటమి ప్రభుత్వానికి జైకొట్టారు..



## రేషన్ బియ్యం పట్టివేత

## ముగిసిన రాష్ట్ర స్థాయి టార్గెట్ బాల్ పోటీలు

8

## యూరియాపై వదంతులు నమ్మొద్దు

తాళ్లపూడి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులకు అవసరమైనంత యూరియా ఎరువు సరఫరా చేస్తున్నామని, వదంతులు నమ్మవద్దని ఏవో రుచిత తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడాల్సి అవసరం లేదన్నారు. ఒక్క ఆగస్టు నెలలోనే 63 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయన్నారు. అన్నదేవరపేట సొసైటీ పరిధిలో గతంతో పోలిస్తే రెట్టింపు అమ్మకాలు జరిగాయని తెలిపారు.

## అద్భుతంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు

● గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి ● నల్లజర్లలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ముగింపు సభ



సమావేశంలో మాటాడుతున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు, హాజరైన నాయకులు

నల్లజర్ల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఎంతో అద్భుతంగా అమలవుతున్నాయని, అందువల్లే ప్రజలు చిరునవ్వులతో మమ్మల్ని నియోజకవర్గాల్లో ఆదరరిస్తున్నారని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. శనివారం నల్లజర్లలో సుపరిపాలనలో తొలి అడుగు ముగింపు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను దీపంపథకం ద్వారా వంట కష్టాలను తీర్చిన ఏకైక సీఎం చంద్రబాబు అన్నారు. నియోజకవర్గంలో 44 వేల కుటుంబాలు ఈ పథకంలో ఉన్నాయన్నారు. 35 వేల మంది తల్లులకు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికివందనం పథకాన్ని అందించామన్నారు. అలాగే ప్రతి రైతు సుఖంగా ఉండాలని ఏటా రూ. 20 వేలు చొప్పున ఈ ఏడాది తొమ్మిది వేల మంది రైతులకు రూ. 218 కోట్లు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఈనెల 15 నుంచి ఉచిత బస్సు మహిళలకు కల్పించడం జరుగుతుందన్నారు.

**వైసీపీ ఒక వైరస్**

వైసీపీ ఒక వైరస్ అని, ఇది సమాజానికి మంచిది కాదన్నారు. దూబచర్లలో వైసీపీ కార్యకర్త ఆత్మహత్య చేసుకుంటే ఎనిమిది రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పుడు రాని వైసీపీ రాబందులు చనిపోయాక వచ్చి శవ రాజకీయం చేశారన్నారు. ఆయన భార్యకు తమ ఆఫీసు ద్వారా ఆర్థిక సహాయం అందించి వైద్యం చేయించామన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధి భేష్**

● బాపిరాజు, గన్ని వీరాంజనేయులు

అభివృద్ధి పరంగా రాష్ట్రంలోని 10 నియోజకవర్గాల్లో మన నియోజకవర్గం ఉండడం ఆనందదాయకమని జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ఉన్నారు. అక్షయ పాత్ర రెస్టారెంట్ వద్ద గీత కార్మికులు సీఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అక్కడ నుంచి పాదయాత్రగా బయలుదేరిన ఎమ్మెల్యే మద్దిపాటికి అడుగడుగునా మహిళలు హారతులు ఇస్తూ... రాఖీలు కట్టారు. అనంతరం పలువురు నేతలు మాట్లాడారు. దీనిలో భాగంగా ఐదువేల మందికి విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యేలు బూరుగుపల్లి శేషారావు, బడేటి చంటి, తాతిన సత్యనారాయణ, పసుమర్తి రతీష్, జమ్ముల సతీష్, కూచిపూడి ఉదయభాస్కరరావు, షేక్‌మీరా, బేతిన దుర్గారావు, గుదె సుబ్బారావు, చెల్లు పెద్దరామన్న, కూసంపూడి బుజ్జి, ప్రత్తిపాటి రాంబాబు, మద్దిపాటి సుబ్బారావు, రావూరి వెంకటరమణ పాల్గొన్నారు.

## ఘనంగా కల్యాణోత్సవం



అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

గోపాలపురం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : గోపాలపురంలోని నక్కిరల్లమ్మ, సోమాలమ్మ వార్ల కల్యాణోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన ఏర్పాటుచేశారు. దాదాపు వెయ్యి మంది వరకు భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు.

## 12న జీపు వేలం

కొవ్వూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): తహశీల్దార్ కార్యాలయంలోని జీపునకు ఈనెల 12వ తేదీన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్ తెలిపారు. కార్యాలయంలో అవసరంలేని ప్రభుత్వ జీపును జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం ఆర్టీఏ కార్యాలయంలో వేలం వేస్తున్నామన్నారు. బిడ్డర్లు చెల్లుబాటయ్యే ఫొటో ఐడీ, చిరునామా రుజువు తీసుకురావాలన్నారు. వేలంలో పాల్గొనే ముందు తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



అనంతపల్లి టోల్‌ప్లాజా వద్ద పట్టుకున్న సివిల్ సప్లై డీటీ సత్యనారాయణ

నల్లజర్ల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): దెందులూరు నుంచి రాజమహేంద్రవరానికి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యాన్‌ను సివిల్ సప్లై డీటీ సత్యనారాయణ శుక్రవారం రాత్రి అనంతపల్లి టోల్ ప్లాజా వద్ద పట్టుకున్నారు. వ్యాన్‌లో నాలుగు టన్నుల 310 కేజీల వరకు బియ్యం ఉన్నట్టు గమనించిన అధికారులు వాహనాన్ని పరిశీలించి సీజ్ చేశారు. సంబంధిత వ్యక్తులపై 6ఏ, 7 వన్ కేసులు నమోదు చేసి, బియ్యాన్ని గోపాలపురం ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు. వ్యాన్‌ను నల్లజర్ల పోలీసులకు అప్పగించారు.

## 14న వాహనాలకు వేలం

కొవ్వూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సారా, ఇతరనేరాల్లో పట్టుబడిన మోటారు వాహనాలకు ఈనెల 14వ తేదీన వేలంపాట నిర్వహిస్తున్నట్టు ఎక్సైజ్ సీఐ జీ.సత్యనారాయణ తెలిపారు. ఆసక్తి కలిగినవారు రూ. 5000 ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చునన్నారు. ఆధార్‌కార్డు తప్పనసరిగా అందించాలన్నారు. పాటలో వాహనం పాడుకోని వారికి ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. వేలం పాటలో వాహనాలు పాడుకున్న వ్యక్తులు అదేరోజు వేలం సొమ్ముతో పాటు 18 శాతం జీఎస్టీ చెల్లించాలన్నారు. రెండు చలానాలు వేర్వేరుగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జీఎస్టీ నెంబర్‌కు జమ చేయాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 9440902430 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని సీఐ సూచించారు.

## ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ

● ఇద్దరి వ్యక్తుల మృతి

● గోపాలపురం మండలం వెంకటాయపాలెం శివారులో ఘటన



ప్రమాదం జరిగిన దృశ్యం

గోపాలపురం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. ఈ ఘటనలో చెల్లితో రాఖీ కట్టించుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో యువకుడు, వివాహ వేడుకకు హాజరై తిరిగి ఇంటికి వస్తున్న వ్యక్తి మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలం వాదాలకుంట గ్రామానికి చెందిన మరపట్ల సువర్ణరాజు (56) తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో జరిగే తమ బంధువుల వివాహ వేడుకలో పాల్గొని తిరిగి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి తిరిగి వస్తున్నాడు. ఇదే క్రమంలో తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన గండేపల్లి మణిశంకర్ (30) రాఖీ పండుగ సందర్భంగా దేవరపల్లి మండలం యాదవోలులో ఉన్న తన చెల్లితో రాఖీ కట్టించుకుని తిరిగి స్వగ్రామమైన పెద్దేవం వెళ్తుండగా మార్గమధ్యంలో వెంకటాయపాలెం శివారులో ఇరువైపు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మణిశంకర్ అక్కడి కక్కడే మృతిచెందాడు. తీవ్రగాయాల పాలైన సువర్ణరాజును హుటాహుటిన రాజమండ్రి ఆసుపత్రికి తరలించినప్పటికి ఫలితం దక్కలేదు. అయితే మణిశంకర్ వార్త తెలిసి అతడి తండ్రి శ్రీనివాస్ (54) గుండె ఆగి కన్నుమూయడం బాధాకరం.

## గిరిజనులు అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి

● ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గిరిజనులు అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏలో ఐఏఎస్‌లను నియమించి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్‌కు అధిక ప్రాధాన్యత, పాఠశాలల భవనాలకు నిధులు విడుదల, వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువచ్చి డోలీ మోతలు లేని గిరిజన గ్రామాలుగా మారుస్తున్నామన్నారు. అలాగే విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు పెట్టామన్నారు. రూ.150 కోట్లతో రెసిడెన్షియల్ స్కూళ్లకు భవనాలు, సీతంపేట, రంపచోడవరం ఐటీడీఏలలో రూ. 50 కోట్లతో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు, పార్వతీపురం, శ్రీశైలం ఐటీడీఏలలో ఆసుపత్రుల నిర్మాణం, అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలు టూరిజం క్లస్టర్లుగా మారతాయన్నారు. మహిళా శిశు సంక్షేమానికి 96 అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు, గ్రామీణ ఆవాస్‌యోజన కింద 54 వేల ఇళ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

**దళిత సమాజానికి జగన్మోహనరెడ్డి క్షమాపణ చెప్పాలి**

జగన్మోహనరెడ్డి మానవత్వం మరిచి తన కాన్వాయ్‌తో వృద్ధ దళితుడు సింగయ్యను ఢీకొని ప్రాణాలు కోల్పోయేలా చేసిన ఘటనపై వైసీపీ ఆడిన బొంకు రాజకీయాన్ని రాష్ట్ర ప్రజలు చూశారని ఎమ్మెల్యే అన్నారు. ప్రశ్నిస్తే మా కార్యకర్తను మేమే చంపుకున్నాం ఏమైంది అంటూ నిస్సిగ్గుగా మాట్లాడడం చూస్తే దళితుల ప్రాణాలకు వైసీపీ ఎంత విలువ ఇస్తుందో అర్థమవుతోందన్నారు. ఇదే ధోరణి నిన్న తిరుపతిలో మరలా బయట పడిందన్నారు. భూమన కరుణాకరరెడ్డి అనుచరులు అనీల్‌రెడ్డి, దినేష్‌రెడ్డి మరో వ్యక్తితో కలిసి దళిత యువకుడిని గదిలో బందించి క్రూరంగా దాడి చేశారన్నారు.

## బాలాత్రిపుర సుందరికి 1000 కమలాలతో అర్చన



అమ్మవారికి సామూహిక కుంకుమపూజలు చేస్తున్న మహిళలు

కొవ్వూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో వేంచేసియున్న శ్రీబాలాత్రిపుర సుందరి సమేత సుందరేశ్వరస్వామి ఆల యంలో శనివారం అమ్మవారికి శ్రావణపౌర్ణమిని పురస్కరించుకుని 1000 కమలపువ్వులతో అర్చన చేశారు. అలాగే ఆలయ అర్చకుడు మానేపల్లి శ్రీనివాసశాస్త్రి పర్యవేక్షణలో సుందరగణేష్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తులు అధికసంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు.



కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

**కనకదుర్గమ్మకు లక్ష గాజులతో అలంకరణ**

తాళ్లపూడి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): తాళ్లపూడిలో వేంచేసియున్న శ్రీనవదుర్గా పరివార శ్రీ చక్రసహిత కనకదుర్గమ్మ వారి ఆలయంలో శనివారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా లక్షగాజులతో మహిళలు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు పండ్లు, పూల మొక్కల పంపిణీ



తిమ్మరాజుపాలెంలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

నిడదవోలు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులందరూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు మీసాల శివ రామ హరిప్రసాద్ అన్నారు. శనివారం తిమ్మరాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరి రక్షణపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, పూలమొక్కలు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా శివరామ హరిప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిఒక్కరూ పర్యావరణ పరిక్షణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి దారపురెడ్డి శ్రీరామ ప్రతాప్, క్లబ్ సభ్యులు అయినీడి పల్లారావు, యాసరపు రామకృష్ణ, సానెపు వెంకట సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎన్. హెప్సిబా, చిక్కాల సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్ర స్థాయి జూనియర్ టార్గెట్ బాల్ పోటీలు



ప్రథమ స్థానం సాధించిన తూర్పుగోదావరి జట్టుకు కప్ అందిస్తున్న దృశ్యం

చాగల్లు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): చాగల్లులో రెండురోజుల పాటు ఉత్సాహంగా జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ టార్గెట్ బాల్ పోటీలు శనివారంతో ముగిశాయి. బాలికల విభాగంలో తూర్పుగోదావరి జట్టు పశ్చిమగోదావరిపై విజయం సాధించింది. పశ్చిమ ద్వితీయస్థానంతో సరిపెట్టుకోగా, తృతీయస్థానంలో విజయనగరం నిలిచింది. అలాగే బాలుర విభాగంలో ప్రథమ స్థానాన్ని విశాఖపట్నం దక్కించుకోగా ద్వితీయస్థానంలో తూర్పుగోదావరి జట్టు, తృతీయస్థానంలో నంద్యాల జట్లు నిలిచాయి. మిక్సిడ్ టార్గెట్‌బాల్ పోటీల్లో ప్రథమ స్థానం విశాఖపట్నం, ద్వితీయస్థానం తూర్పుగోదావరి, తృతీయస్థానం శ్రీకాకుళం జట్లు విజయం సాధించాయి. బాలుర విభాగంలో బెస్టు షూటర్‌గా అబిరామ్ (తూర్పు), బాలికల విభాగంలో బెస్ట్ షూటర్‌గా నవ్య (విశాఖ) పతకాలు సాధించారు. విజేతలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకుడు కరుటూరి సతీష్, దొంగ రామకృష్ణ, టార్గెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి సురేష్‌కుమార్, విద్యాకమిటీ సభ్యులు కొఠారు గోపాలకృష్ణ, ఎం. భగవాన్, చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## ఘనంగా రాఖీ పండుగ



వేలివెన్నులో మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావుకు రాఖీ కడుతున్న మహిళలు

ఉండ్రాజవరం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలో అన్నాచెల్లెళ్ల అనుబంధాలను గుర్తుచేసుకుంటూ రాఖీ పండుగను ఉత్సాహంగా యువతీ,యువకులు శనివారం జరుపుకున్నారు. డ్వాక్రాకు చెందిన వీవోఏలు మంత్రి దుర్గేష్, ఏపీఎస్ఎస్‌డీసీ చైర్మన్ బూరుగుపల్లి శేషారావుకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వేలివెన్నులో శేషారావును కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా శేషారావు మాట్లాడుతూ సీఎం మహిళాభ్యుదయానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వీవోఏలు జీ.రాజేశ్వరి, గంగాభవాని, శ్రీదేవి, సుబ్బలక్ష్మి, వెంకటలక్ష్మి, కరుణ, రమాదేవి,అమ్మాజీ, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**నల్లజర్ల:** మండలంలో రాఖీ పండగను శనివారం ఘనంగా నిర్వహించారు. అన్న చెల్లెలు, అక్క తమ్ముళ్లకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. అలాగే మండలంలో పలు గ్రామాల్లోనూ జరుపుకున్నారు.

నూతన వస్త్రాలు ధరించి రాఖీలు కట్టిన అక్క, చెల్లెళ్లకు తమ్ముళ్లు కానుకలు అందించారు.

## పేకాట స్థావరంపై దాడి .. ఎనిమిది మంది అరెస్టు

తాళ్లపూడి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రక్కిలంకలోని పద్మావతి లాడ్జిలో శుక్రవారం రాత్రి పేకాట ఆడుతున్నారని అందిన సమాచారం మేరకు ఎస్ఐ టీ. రామకృష్ణ తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. ఇందులో పేకాట ఆడుతున్న ఎనిమిది మం దిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 13,590 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలు కొనసాగిస్తే క్షమించేది లేదని, ఎక్కడైనా ఎలాంటివి నిర్వహిస్తే తమకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమకు ఫోన్ చేసి చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

## ఆలయాల్లో విశేష పూజలు



దేవరపల్లిలో హయగ్రీవ ఉత్సవ విగ్రహాన్ని తీసుకొస్తున్న వేదపండితులు

దేవరపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాస, కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవరపల్లి మండలంలోని ప్రధాన ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవరపల్లిలోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రావణపౌర్ణమి సందర్భంగా ఉపాలయంలో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మి హయగ్రీవ జయంతి సందర్భంగా విశేషపూజలు నిర్వహించారు. హయగ్రీవ స్వామివారికి స్థానిక సౌభాగ్య దుర్గాంబిక ఆలయ మహిళా కమిటీ సభ్యులు యాలకుల దండ సమర్పించారు. శనివారం శ్రావణ పౌర్ణమి కావడంతో వేలాదిమంది భక్తులు స్వామివార్ని దర్శించుకున్నారు. సాయంత్రం వెంకటేశ్వరస్వామి జన్మనక్షత్రం అయిన శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వర్ణపుష్పార్చన అనంతరం గరుడ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుడు పొర్లుదండాలతో మొక్కుతీర్చుకున్నాడు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు కేశవాచార్యులు, దుర్గాప్రసాద్ ఆచార్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



చాగల్లులో అమ్మవారిని చామంతి పూలతో అలంకరించిన దృశ్యం

**చాగల్లు:** మండల కేంద్రమైన చాగల్లులోని ధనలక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రావణమాస పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం అమ్మవారికి పంచామృతములతో అభిషేకాలు నిర్వహించారు. బ్రాహ్మణ గూడెం గ్రామదేవత నాగారమ్మ వారి ఆలయంలోనూ విశేష పూజలు జరిగాయి.

## ఒకరిపై కేసు నమోదు

కొవ్వూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఓ వృద్ధురాలి (70) బంగారం చెవిదిద్దులు దొంగిలించుకుపోయిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు కొవ్వూరు పట్టణ హెడ్‌కానిస్టేబుల్ ఆర్.సాంబమూర్తి తెలిపారు. వివరాలివి .. చిట్యాలకు చెందిన ఊనగట్ల పుట్టాలమ్మ మూడురోజుల క్రితం వాడపల్లిలోని అక్క ఇంటికి వచ్చింది. తిరిగి శనివారం తన సొంతూరు బయటుదేరింది. కాగా వాడపల్లి సెంటర్‌లో గుర్తుతెలియని వ్యక్తిని లిఫ్టు అడిగి బండి ఎక్కింది. ఈక్రమంలో గోదావరిగట్టుపై ఉన్న కొవ్వూరమ్మ ఆలయం వద్దకు వచ్చేసరికి ఆ వ్యక్తి బండి ఆపి మీ చెవిదిద్దులు బాగున్నాయి.. మా అమ్మకు కూడా ఇలాంటివే చేయిద్దామని అనుకుంటున్నానని.. ఒకసారి ఇస్తారా అని అడిగాడు. దీంతో ఆమె మూడు గ్రాముల చెవిదిద్దులు తీసి ఇవ్వగా, ఆ వ్యక్తి అక్కడ నుంచి పరార య్యాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధిత మహిళ అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

## గ్యాస్ ఏజెన్సీలో చోరీపై దర్యాప్తు

నిడదవోలు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విజయదుర్గ గ్యాస్ ఏజెన్సీలో శుక్రవారం రాత్రి జరిగిన చోరీపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అంతకుముందు రోజు వరకు భారీ మొత్తంలో నగదు ఉందని, శుక్రవారమే యజమానులు నగదు అంతా తీసుకుని వెళ్లిపోయినట్టు సమాచారం. దీంతో కొద్ది మొత్తంలో మాత్రమే చోరీ జరిగినట్టు తెలిసింది. దీనిపై పోలీసులు క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలు సేకరించారు. పట్టణ ఎస్ఐ జగన్మోహన్ కేసు నమోదు చేశారు.

## ఉపాధికి బయలుదేరి.. ఊపిరి వదిలి!

**లారీ ఢీకొని ఇద్దరు నర్సరీ కూలీలు మృతి**

**కొవ్వూరు మండలం సీతంపేటలో ఘటన**



దవులూరి సుబ్రహ్మణ్యం, లంకే దుర్గాప్రసాద్ మృతదేహాలు



ప్రమాదానికి కారణమైన లారీ

కొవ్వూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): లారీ ఢీకొని ఇద్దరు నర్సరీ కూలీలు మృతిచెందినట్టు కొవ్వూరు రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. వివరాల ప్రకారం... తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారంకు చెందిన 10 మంది 5 మోటారుసైకిళ్లపై ప్రతిరోజు మాదిరిగా శనివారం ఉదయం కడియపులంక నర్సరీ పనికి బైక్‌పై బయలుదేరారు. కొవ్వూరు మండలం సీతంపేట గ్రామంలోని రంగాబొమ్మ సెంటర్ (విజ్జేశ్వరం సెంటర్) చేరుకునేసరికి వెనుక నుంచి వస్తున్న టిప్పరు లారీ ఒక బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో లంకే దుర్గాప్రసాద్ (26), దవులూరి సుబ్రహ్మణ్యం (42) బైక్ పై నుంచి కిందపడి గాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న కొవ్వూరు రూరల్ ఎస్ఐ శ్రీహరిరావు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ విజ్జేశ్వరానికి చెందిన గోడి వెంకటేశ్వరరావుదిగా గుర్తించారు. నిడదవోలు మండలం గోపవరానికి చెందిన లారీడ్రైవర్ కోమలి స్వామి, లారీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**కానూరు అగ్రహారంలో విషాదఛాయలు**

పెరవలి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): లంకే దుర్గాప్రసాద్, దవులూరి సుబ్రహ్మణ్యం మృతిచెందడంతో స్వగ్రామం కానూరు అగ్రహారంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మరో 2 రోజుల్లో దుర్గాప్రసాద్ పెళ్లిచూపులు జరగనున్నాయి.

**మంత్రి సంతాపం**

సీతంపేటలో లారీ ఢీకొని ఇద్దరు నర్సరీ కూలీలు మృతిచెందడంపై రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ సంతాపం తెలియజేశారు. సమాచారం తెలిసిన వెంటనే కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. పోలీసులను ఆరా తీశారు. తక్షణసాయం కింద మృతుల కుటుంబాలకు రూ.10 వేలు చొప్పున వ్యక్తిగతంగా ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు సాయం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేస్తున్న మంత్రి దుర్గేష్

**వ్యక్తి అదృశ్యంపై కేసు**

కొవ్వూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు కొవ్వూరురూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. మండలంలోని దర్శవరం గ్రామానికి చెందిన కోరశిఖ సత్యనారాయణ ఈ నెల 8వ తేదీన భార్యతో ఘర్షణపడ్డాడు. దీంతో ఇంటినుంచి బయటకు వెళ్లిన సత్యనారాయణ తిరిగి రాకపోవడంతో చుట్టుప్రక్కల వెతికారు. కనిపించకపోవడంతో కుమారుడు కోరశిఖ లక్ష్మీనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.